మన తొలివెలుగు

RNI· TGBIL/26/A2289

తెలుగు దినపత్రిక

www.manatolivelugu.in

CEO & Chief Editor : Vanga Nagaraj Reddy (Raju)

హైదరాబాద్ | గురువారం 22 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 131 | పేజీలు : 8 | వెల : 2/-

క్యూ2 ఫలితాలు..

హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐకి లాభాల పంట

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి రెండో త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. సెప్టెంబర్‌తో ముగిసిన ఈ ఫలితాల్లో బ్యాంక్ ఏకీకృత నికర లాభం ఐదు శాతానికి పైగా పెరిగి.. రూ.రూ.20,700 కోట్లకు చేరింది. మేరకు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో బ్యాంక్ వెల్లడించింది. గతేడాది ఇదే కాలంలో ఆ మొత్తం రూ.19,611 కోట్లుగా ఉంది దేశంలోని అతిపెద్ద ప్రైవేటు రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ స్టాండలోన్ ప్రాతిపదికన నికర లాభం రూ.19,510 కోట్లకు చేరింది. గతేడాదితో పోలిస్తే 4.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. బ్యాంక్ ఆదాయం గతేడాదితో పోలిస్తే.. రూ. 91,040 కోట్ల నుంచి రూ.97,258 కోట్లకు పెరిగింది. అదే సమయంలో ఖర్చులు పెరిగాయి. ఆ ఖర్చుల మొత్తం రూ. 63,117 కోట్ల నుంచి రూ. 67,774 కోట్లకు చేరింది. స్థూల నిరర్ధక ఆస్తుల విషయంలో బ్యాంక్ మెరుగైన గణాంకాలను నమోదు చేసింది. వాటి నిష్పత్తి అంతకుముందు త్రైమాసికంలో 1.17 శాతంగా ఉండగా.. తాజాగా 1.11 శాతానికి మెరుగుపడింది.



విజయనగరం కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ తేదీ మార్పు

- అక్టోబర్ 28కి బదులుగా 29న పోలింగ్ నిర్వహణ
- పైడితల్లి సిరిమాను ఉత్సవం కారణంగా ఎస్ఈసీ నిర్ణయం
- అక్టోబర్ 30న యథాతథంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ



ఉద్ధవ్‌పై ఎన్డీయే ఎదురుదాడి

- 'అధికార మార్పిడి' వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం
- అధికార మార్పిడి కోసమే వచ్చామన్న ఉద్ధవ్ థాకరే
- కాషాయం తమ గుర్తింపు అని, ఎవరూ దొంగిలించలేరని వ్యాఖ్య
- ఉద్ధవ్ వ్యాఖ్యలపై ఎన్డీయే కూటమి నేతల తీవ్ర స్పందన
- థాకరే హిందుత్వంపై ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని బీజేపీ, శివసేన ఆరోపణ
- ఈ వ్యాఖ్యలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని ఎన్డీయే స్పష్టం

దసరా వేళ తెలంగాణలో దుమ్మురేపిన

లిక్కర్ సేల్స్



యాడ్.. క్వార్టర్ ప్రైజ్

తెలంగాణలో దసరా పండుగ వేళ భారీగా మద్యం అమ్మకాలు నమోదు

నాలుగు రోజుల్లోనే మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల విలువైన మద్యం

ముఖ్యంగా దసరా ముందురోజు అక్టోబర్ 19న ఒక్కరోజులోనే రూ.303 కోట్ల 40 లక్షల మద్యం అమ్ముడుపోయింది.

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా నమోదయ్యాయి. పండుగకు ముందు నాలుగు రోజుల్లోనే మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ లెక్కలు రాష్ట్రంలో మద్యం వినియోగం పెరుగుదలను, తద్వారా ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సూచిస్తున్నాయి. ముఖ్యంగా దసరా పండుగకు ముందురోజు, అక్టోబర్ 19న, మద్యం అమ్మకాలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. ఆ ఒక్క రోజులోనే ఏకంగా రూ.303 కోట్ల 40 లక్షల విలువైన మద్యం అమ్ముడుపోయింది. పండుగకు ముందు ఈ అమ్మకాలు పెరగడం సాధారణంగా జరిగే పరిణామమే అయినప్పటికీ, ఈసారి నమోదైన సంఖ్యలు గత రికార్డులను అధిగమించాయి. అమ్మకాల వివరాలను పరిశీలిస్తే, అక్టోబర్ 14న రూ.102 కోట్ల 17 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 15న మద్యం డిపోలకు సెలవు కావడంతో అమ్మకాలు నమోదు కాలేదు. తిరిగి అక్టోబర్ 16న రూ.126 కోట్ల 32 లక్షలు, అక్టోబర్ 17న రూ.223 కోట్ల 25 లక్షల విలువైన మద్యం అమ్ముడైంది. అక్టోబర్ 18న ఆదివారం సెలవు కావడంతో అమ్మకాలు తగ్గగా, అక్టోబర్ 19న అత్యధికంగా రూ.303 కోట్ల 40 లక్షల విక్రయాలు జరిగాయి. ఈ నాలుగు పనిదినాల్లో మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల అమ్మకాలు నమోదయ్యాయి. - మిగతా 3లో



తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు

బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్

రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు. బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల - మిగతా 3లో



సీఎంఆర్ఎల్ కేసు: పినరయి విజయన్ కుటుంబానికి సుప్రీంకోర్టులో ఊరట

- వారం రోజుల పాటు విచారణపై స్టే విధించిన సుప్రీంకోర్టు
- హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసుకునేందుకు అనుమతి
- ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయలేదని స్పష్టం చేసిన ధర్మాసనం





దిల్లీలో మళ్లీ వాయు కాలుష్యం

దేశ రాజధాని దిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం మరోసారి ఆందోళన కలిగిస్తోంది. గాలి నాణ్యత సూచీ దిగజారడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కాలుష్య నియంత్రణ చర్యలను వేగవంతం చేసేందుకు దిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్ఏపీ) స్టేజ్-1ను తక్షణమే అమలు చేస్తున్నట్లు వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) బుధవారం ప్రకటించింది. రానున్న రోజుల్లోనూ గాలి నాణ్యత ఇదే స్థాయిలో కొనసాగే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.

ఒక్కరోజులోనే పెరిగిన కాలుష్యం

దిల్లీలో అక్టోబర్ 20న వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 179గా నమోదైంది. ఇది 'మోస్తరు' కేటగిరీ పరిధిలోకి వస్తుంది. అయితే అక్టోబర్ 21న మధ్యాహ్నం 2 గంటలకు ఈ సూచీ 244కు చేరింది. దీంతో గాలి నాణ్యత 'పూర్' కేటగిరీలోకి వెళ్లింది. ఒక్కరోజు వ్యవధిలోనే కాలుష్య స్థాయిలు గణనీయంగా పెరగడం అధికారులను అప్రమత్తం చేసింది. భారత వాతావరణ విభాగం (ఐఎండీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీ (ఐఐటీఎం) అంచనాల ప్రకారం, రానున్న రోజుల్లోనూ దిల్లీలో గాలి నాణ్యత 'పూర్' కేటగిరీలో కొనసాగే అవకాశాలున్నాయి. ఈ పరిస్థితిని సమీక్షించిన, భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు కాలుష్యాన్ని మరింత పెరగకుండా నిరోధించేందుకు తొలి దశ చర్యలను అమలు చేయాలని నిర్ణయించింది.

జీఆర్ఏపీ స్టేజ్-1 ఎందుకు?

వాయు కాలుష్యం పెరుగుతున్నప్పుడు పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి దశలవారీగా చర్యలు చేపట్టే విధానమే గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్. గాలి నాణ్యత ఆధారంగా వివిధ దశల్లో నియంత్రణ చర్యలను అమలు చేస్తారు. ప్రస్తుతం దిల్లీలో ఏక్యూఐ 244కు చేరడంతో తొలి దశను అమల్లోకి తీసుకొచ్చారు. ఈ నిర్ణయం దిల్లీకి మాత్రమే పరిమితం కాకుండా మొత్తం జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) పరిధిలో వర్తిస్తుందని సీఏక్యూఎం స్పష్టం చేసింది. సంబంధిత ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, అమలు చేసే ఇతర విభాగాలు తమ పరిధిలోని చర్యలను పర్యవేక్షించాలని



ఆదేశించింది. ఇప్పటికే అమల్లో ఉన్న కాలుష్య నియంత్రణ మార్గదర్శకాలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించింది. గాలి నాణ్యత మరింత దిగజారకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపింది. పౌరులు కూడా జీఆర్ఏపీ స్టేజ్-1లో సూచించిన మార్గదర్శకాలను పాటించాలని కోరింది.

పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం

దిల్లీతో పాటు ఎన్‌సీఆర్‌లో గాలి నాణ్యతను అధికారులు నిరంతరం గమనిస్తారని సీఏక్యూఎం తెలిపింది. వాయు కాలుష్య స్థాయిలు, వాతావరణ శాఖలు వెల్లడించే భవిష్యత్ అంచనాలను బట్టి తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. అవసరాన్ని బట్టి అదనపు చర్యలపై సమీక్ష ఉంటుందని వెల్లడించింది. కాలుష్యాన్ని నియంత్రించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి. జీఆర్ఏపీ తొలి దశ అమలుతో కాలుష్య నియంత్రణకు సంబంధించిన ప్రస్తుత చర్యలను ముమ్మరం చేయడంపై అధికారులు దృష్టి సారించనున్నారు.

గత పదేళ్లలో కాలుష్యం తీవ్ర సమస్య: మంత్రి

దిల్లీలో వాయు కాలుష్యంపై పర్యావరణ శాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఆందోళన వ్యక్తం చేశారు. గత పదేళ్ల నుంచి 12 ఏళ్ల కాలంలో రాజధానిలో గాలి నాణ్యత తీవ్రంగా దెబ్బతిన్నదని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వాలు కాలుష్యానికి పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, రాజస్థాన్ వంటి రాష్ట్రాలను బాధ్యులుగా చూపుతూ వచ్చాయని, అయితే సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోలేకపోయాయని విమర్శించారు. అదే సమయంలో ప్రస్తుత ఏడాదిలో ఇప్పటివరకు 214 రోజులు 'గుడ్' లేదా 'మోడరేట్' కేటగిరీల్లో గాలి నాణ్యత నమోదైందని మంత్రి వెల్లడించారు. కొవిడ్ ప్రభావిత సంవత్సరాన్ని మినహాయించి చూస్తే, గత 12 ఏళ్లలో ఇదే అత్యధికమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలతో పాటు దిల్లీ ప్రజల సహకారం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని తెలిపారు.

ఆందోళనలు హింసకు దారితీస్తాయి

ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (ఎస్ఈఎం) జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపును సవాలు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు సౌరవ్ దాస్, అశుతోశ్ రాంకా దాఖలు చేసిన పిటిషన్‌పై దిల్లీ హైకోర్టు కీలక సూచనలు చేసింది. స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వద్ద విచారణ పూర్తయ్యే వరకు వేచి చూడాలని పేర్కొంది. అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే అప్పీలేట్ కోర్టును ఆశ్రయించాలని జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ ధర్మాసనం సూచించింది. అలాగే ఫ్రాన్స్‌లో విద్యార్థుల ఆందోళనలు అగ్నిప్రమాదాలు, దోపిడీలకు దారితీసిన పరిణామాలను ఈ సందర్భంగా ప్రస్తావించింది. దీంతో సీజేపీ నేతలు హైకోర్టులో తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోశ్ రాంకాలను అక్టోబర్ 13న పోలీసులు అరెస్టు చేశారు. దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టే క్రమంలో వారు పోలీసుల బారికేడ్లను దాటి అక్కడికి ప్రవేశించినట్లు ఆరోపణలు ఉన్నాయి. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేసినట్లు పేర్కొన్నారు. జంతర్‌మంతర్‌ను నిరసన ప్రదేశంగా గుర్తించిన అనుమతులను రద్దు చేసిన తర్వాత అక్కడికి వెళ్లడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తమ న్యాయ కస్టడీని పొడిగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీజేపీ నేతలు దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. వారి కస్టడీ గడువు బుధవారంతో ముగియున్న నేపథ్యంలో పిటిషన్?ను అత్యవసరంగా విచారించేందుకు న్యాయస్థానం అంగీకరించింది. అయితే ప్రత్యామ్నాయ న్యాయ మార్గాలను అనుసరించకుండా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ధర్మాసనం ప్రశ్నించింది. సంబంధిత ఎస్ఈఎం విచారణ కోసం వేచి చూడాల్సిన అవసరాన్ని కూడా ప్రస్తావించింది. దీంతో పిటిషనర్లు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.



బారికేడ్లు దాటడంపై కోర్టు అభ్యంతరం

జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ నేతృత్వంలోని ధర్మాసనం నిరసనల నిర్వహణలో పోలీసుల అనుమతి ప్రాధాన్యాన్ని వివరించింది. జంతర్‌మంతర్ నిరసన ప్రదేశంగా గుర్తింపు కోల్పోయిన తర్వాత కూడా అక్కడికి వెళ్లాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించింది. బారికేడ్లను ఏర్పాటు చేయడం వెనుక నిర్దిష్టమైన ఉద్దేశం ఉంటుందని, వాటిని దాటడం వల్ల ఇతరులు కూడా ఆ ప్రాంతంలోకి ప్రవేశించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొంది. నిరసనకారుల నియంత్రణలో లేని వ్యక్తులు అక్కడికి చేరితే పరిస్థితులు సంక్షిప్తంగా మారవచ్చని ధర్మాసనం అభిప్రాయపడింది. ఆందోళనకు సంబంధం లేని వారు ప్రవేశించి గందరగోళం సృష్టిస్తే, దాని ప్రభావం అసలు నిరసనకాలపైనా పడే ప్రమాదం ఉంటుందని సూచించింది. నిరసనలకు అనుమతి తీసుకోవడం అనేది ఆందోళనలను అడ్డుకోవడానికి మాత్రమే కాదని కోర్టు స్పష్టం చేసింది. ఇతరులు వచ్చి పరిస్థితులను చెడగొట్టకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడటం కూడా పోలీసుల అనుమతి విధానంలో కీలక ఉద్దేశమని వివరించింది.

ఫ్రాన్స్ అల్లర్లతో పోలిక ఎందుకు?

విద్యార్థుల ఆందోళనలుగా ప్రారంభమైన నిరసనలు హింసాత్మక ఘటనలకు దారితీసిన ఉదంతాలు దేశ సరిహద్దులకు పరిమితం కాలేదని హైకోర్టు పేర్కొంది. ఫ్రాన్స్‌లో విద్యార్థుల నేతృత్వంలో మొదలైన నిరసనలు చివరకు నిప్పంటించే ఘటనలు, దోపిడీలకు దారితీసిన పరిణామాలను ఉదాహరణగా ప్రస్తావించింది. నిరసన ప్రారంభమైనప్పుడు దాని ఉద్దేశం ఒకటిగా ఉన్నా, ఆ తర్వాత పరిస్థితులు మారే అవకాశం ఉంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది. శాంతిభద్రతలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉన్నప్పుడు నిరసన నిర్వాహకులు ఎవరు? వారి అనుబంధ సంస్థ ఏమిటి? ఆ సంఘం లక్ష్యాలేంటి? అనే అంశాలు ప్రాధాన్యం సంతరించుకుంటాయని పేర్కొంది. అయితే, నిషేధం లేదా అనుమతి రద్దు చేసిన ప్రదేశంలో నిరసన చేపట్టడం ఎంతవరకు తీవ్రమైన చర్యగా పరిగణించాలనే అంశాన్ని కూడా కోర్టు ప్రస్తావించింది. బారికేడ్లు దాటి వెళ్లిన వ్యవహారంపై చట్టపరమైన అంశాలను ప్రత్యేకంగా పరిశీలిస్తామని తెలిపింది. నిరసన నిర్వహించిన తీరుపై అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, ఆ చర్యల చట్టబద్ధతను పరిశీలించడం వేరే అంశమని ధర్మాసనం పేర్కొంది.

'మీరు జెన్-జెడ్ కాదు'

విచారణ సందర్భంగా సీజేపీ నేతల వయసును కూడా ధర్మాసనం అడిగి తెలుసుకుంది. సౌరవ్ దాస్ వయసు 26 ఏళ్లు కాగా, ఆశుతోశ్ రాంకా వయసు 31 ఏళ్లు. వారి వయసుల నేపథ్యంలో మీరు జెన్-జెడ్ తరానికి చెందినవారు కాదని వ్యాఖ్యానించిన న్యాయమూర్తి మిలీనియల్స్ ఏ వయో వర్గానికి చెందుతారని సరదాగా ప్రశ్నించారు. విద్యార్థుల ఉద్యమంగా మొదలైన నిరసన క్రమంగా వేరే స్వరూపం సంతరించుకుందనే విషయాన్ని కూడా కోర్టు ప్రస్తావించింది. నిరసనలో పాల్గొనే వ్యక్తులు మారకపోయినా, వారి ఆందోళనకు సంబంధించిన కారణాలు మారే అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది. శాంతిభద్రతలకు భంగం కలిగే ప్రమాదం ఉందనే అనుమానం ఏర్పడినప్పుడు నిర్వాహకుల నేపథ్యం, సంస్థ లక్ష్యాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వివరించింది.

అంగరంగా వైభవంగా 'జంబూ సవారీ'

మైసూరులో ఘనంగా దసరా సంబరాలు

కర్ణాటకలోని మైసూరు నగరం విజయదశమి వేడుకలతో సందడిగా మారింది. 11 రోజుల పాటు వైభవంగా నిర్వహించిన మైసూరు దసరా ఉత్సవాల ముగింపు ఘట్టంలో భాగంగా బుధవారం విజయదశమి ఊరేగింపు ప్రారంభమైంది. రాష్ట్ర పండుగగా జరుపుకునే ఈ ఉత్సవాలు కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు, పూర్వపు రాజవైభవాన్ని ప్రతిబింబించాయి. సాయంత్రం జరిగే ప్రసిద్ధ 'జంబూ సవారీ'ని వీక్షించేందుకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. 'ప్రశాంత' అనే ఏనుగు నేతృత్వంలో అలంకరించిన 12 ఏనుగులు ఈ ఊరేగింపులో పాల్గొననున్నాయి. 750 కిలోల బరువున్న బంగారు పూత పూసిన అంబారీలో చాముండేశ్వరి దేవి విగ్రహాన్ని ఉంచి ఊరేగించడం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మైసూరు దసరా వేడుకలను వీక్షించేందుకు వివిధ దేశాలకు చెందిన దౌత్యవేత్తలు, విదేశీ ప్రముఖులు హాజరయ్యారు. యూరోపియన్ యూనియన్ రాయబారి జీన్-ఎరిక్ పాక్వెట్, చైనా రాయబారి జు ఫీహాంగ్, భారతదేశంలో ఈక్వెడార్ రాయబారి ఫెర్నాండో బుచెలి, మొజాంబిక్ హైకమిషనర్ అర్మాండో పెడ్రో, బల్గేరియా రాయబారి నికోలే యాంకోవ్, బ్రిటన్ డిప్యూటీ హైకమిషనర్ హర్ష్‌బీర్ సంఘా ఈ కార్యక్రమానికి వచ్చిన వారిలో ఉన్నారు. కర్ణాటక ఉన్నత విద్యాశాఖ మంత్రి బసవరాజ్ రాయరెడ్డి వారికి స్వాగతం పలికారు. డానిష్ కాన్సుల్ జనరల్ పీటర్ వింతర్, ఇజ్రాయెల్ కాన్సుల్ జనరల్ ఓర్లీ వీట్జ్‌మాన్, ఆస్ట్రేలియన్ కాన్సుల్ జనరల్, అర్మేనియా రాయబార కార్యాలయ కౌన్సిలర్ మారత్ మెలికియన్ కూడా వేడుకల్లో పాల్గొన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ఆహ్వానం మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, కేరళకు చెందిన ప్రముఖ నాయకుడు వి.డి. సతీశన్ కూడా ఈ ఏడాది వేడుకలకు హాజరవుతున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దేశ, విదేశాల ప్రముఖుల రాకతో మైసూరు దసరా ఉత్సవాలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

రాజవంశ సంప్రదాయాలకు ప్రత్యేక పూజలు

మైసూరు రాజప్రాసాదంలో విజయదశమి సందర్భంగా సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించారు. పూర్వపు మైసూరు రాజవంశ వారసుడు యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్ అంబ విలాస్ ప్యాలెస్ నుంచి అదే ప్రాంగణంలోని భువనేశ్వరి దేవి ఆలయం వరకు 'విజయ యాత్ర' చేపట్టారు. అక్కడ శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 1.36 గంటల నుంచి 1.56 గంటల మధ్య శుభప్రదమైన మకర లగ్నంలో ప్రధాన ఊరేగింపు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అంబ విలాస్ ప్యాలెస్‌లోని బలరామ ద్వారం వద్ద డి.కె. శివకుమార్, ఇతర మంత్రులు, ప్రముఖులు 'నంది ధ్వజం'కు పూజలు చేశారు. అనంతరం విజయదశమి ఊరేగింపునకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శివకుమార్ రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఊరేగింపు ప్రారంభానికి కొన్ని గంటల ముందే ప్రజలు మార్గమధ్యంలో పెద్ద సంఖ్యలో వేచి ఉన్నారు.

డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు

2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ మూడున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. మూడు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరుగుతుంది."

డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు

మాదకద్రవ్యాల సమస్య కేవలం వ్యక్తులకు సంబంధించినది మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతుందని అమిత్ షా అన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం జాతీయ భద్రతకు కూడా కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్‌పై పోరాటం' అనే థీమ్‌తో చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీని అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది పోలీసులతో కూడిన రైడర్లు ఇందులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ర్యాలీలో పాల్గొనే రైడర్లు అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించే ఏక్తా పరేడ్‌లో పాల్గొంటారని అధికారిక ప్రకటన తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ ప్రాంతాలతో పాటు పలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

నక్సలిజం నిర్మూలనలో పోలీసుల పాత్ర కీలకం

అలాగే దేశంలో దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించామని అమిత్ షా పేర్కొన్నారు. ఈ పోరాటంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్), దాని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భద్రతా బలగాల త్యాగాలు, అంకితభావం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. 1981 నుంచి 2026 మార్చి మధ్య నక్సలిజానికి సంబంధించిన హింసాకాండలో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, సుమారు 13,700 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అమిత్ షా తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన సిబ్బందికి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజం సమస్యను అధిగమించి దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి భద్రతా సిబ్బంది చేసిన త్యాగాలు పునాది వేశాయని అమిత్ షా అన్నారు. అమరుల కుటుంబాల త్యాగాలను యావత్ దేశం గుర్తిస్తుందని, వారికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతోందని పేర్కొన్నారు.

అమర పోలీసులకు ప్రధాని మోదీ నివాళులు

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు ఎక్స్ మాధ్యమంలో ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. శాంతి భద్రతలను కాపాడటం, నేరాలను అరికట్టడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం వంటి విషయాల్లో పోలీసుల కృషి వెలకట్టలేనిదని ప్రధాని కొనియాడారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు చెప్పేందుకు పోలీసుల సంస్మరణ దినోత్సవం ఒక మంచి సందర్భం అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21న జాతీయ పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో భారీగా ఆయుధాలు ధరించిన చైనా సైనికులు జరిపిన దాడిలో 10 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

జాతీయ భద్రతను పరిరక్షించడంలో కేంద్రం విఫలం

మణిపుర్ హింసాకాండపై కాంగ్రెస్

మణిపుర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై కాంగ్రెస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. వ్యూహాత్మకంగా కీలకమైన సరిహద్దు రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో, రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో, జాతీయ భద్రతను రక్షించడంలో బీజేపీ విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఇటీవల నలుగురు అమాయక పౌరులు హత్యకు గురికావడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మే 2023 నుంచి ఇప్పటివరకు 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 24,530 మంది సహాయక శిబిరాల్లో దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించేందుకు కేంద్రం తీసుకున్న చర్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మళ్లీ రక్తసిక్తమైన మణిపుర్

మణిపుర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండలో నలుగురు అమాయక పౌరులు దారుణంగా హత్యకు గురికావడాన్ని ఖర్గే ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీజేపీ అసమర్థత వల్లే రాష్ట్రం మళ్లీ రక్తసిక్తమవుతోందని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. మే 2023లో లోయ ప్రాంతానికి చెందిన మైతీ వర్గానికి, కొండ ప్రాంతానికి చెందిన కుకీ వర్గానికి మధ్య ప్రారంభమైన జాతి ఘర్షణలు రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని పేర్కొన్నారు. ఈ హింసాకాండలో ఇప్పటివరకు కనీసం 306 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 49 మంది ఆచూకీ తెలియకుండా పోయిందని, వేలాది మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ ఘర్షణల ప్రభావాన్ని మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు ఇప్పటికీ ఎదుర్కొంటున్నాయని ఖర్గే అన్నారు. వేలాది మంది తమ ఇళ్లకు దూరంగా సహాయక శిబిరాల్లో జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడం, బాధితులకు భద్రత కల్పించడం, నిర్వాసితులను తిరిగి వారి నివాసాలకు చేర్చడం వంటి అంశాల్లో కేంద్రం బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

మోదీ, అమిత్ షాకు మూడు ప్రశ్నలు

మణిపుర్ పరిస్థితులపై ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా మూడు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. జూన్ 2023లో అమిత్ షా ఏర్పాటు చేసిన శాంతి కమిటీకి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి, పౌరులను రక్షించడానికి, భద్రతాపరమైన సవాళ్లను పరిష్కరించడానికి ఇప్పటివరకు తీసుకున్న నిర్దిష్ట చర్యలేమిటని నిలదీశారు. సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ గీతా మిట్టల్ కమిటీ సిఫార్సులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని కోరారు. సహాయక శిబిరాల్లో 31 అసహజ మరణాలు సంభవించినట్లు సుప్రీంకోర్టు వెల్లడించినప్పటికీ, వేలాది మంది ఇంకా ఎందుకు నిరాశ్రయులుగా ఉన్నారని ఖర్గే ప్రశ్నించారు. మహిళలు, పిల్లలు, నిర్వాసిత కుటుంబాల భద్రత, గౌరవం, పునరావాసం కోసం ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడేళ్లకు పైగా కాలం గడిచినా పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని విమర్శించారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడం, ముఖ్యమంత్రిని మార్చడం, తిరిగి బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం వంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నా శాంతి నెలకొనలేదని ఖర్గే అన్నారు. హింస ప్రారంభమైన తర్వాత దాదాపు 29 నెలల పాటు మణిపుర్‌లో అడుగుపెట్టని ప్రధాని మోదీ, పార్లమెంటులో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇంతటి పాలనా వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అమాయకుల ప్రాణాలు మరెన్ని కోల్పోతే కేంద్రం స్పందిస్తుందని నిలదీశారు. మణిపుర్‌కు న్యాయం, గౌరవం, రాజ్యాంగ హక్కులు, శాశ్వత శాంతి లభించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర భద్రత, స్థిరత్వాన్ని బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం పణంగా పెట్టకూడదని హెచ్చరించారు. అలాగే మహిళా రిజర్వేషన్ల విషయంలో ప్రధాని మోదీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఖర్గే ఆరోపించారు.

విజయనగరం కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ తేదీ మార్పు

విజయనగరం నగరపాలక సంస్థ ఎన్నికల పోలింగ్ తేదీలో మార్పు జరిగింది. ముందుగా ప్రకటించినట్లు అక్టోబర్ 28న కాకుండా, అక్టోబర్ 29న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) స్పష్టం చేసింది. ప్రసిద్ధ పైడితల్లి అమ్మవారి సిరిమాను ఉత్సవం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. విజయనగరంలో అక్టోబర్ 27న సిరిమాను ఉత్సవం జరగనుంది. ఈ ఉత్సవానికి సుమారు 4 నుంచి 5 లక్షల మంది భక్తులు హాజరవుతారని జిల్లా యంత్రాంగం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో భద్రతా సిబ్బంది కేటాయింపు, ట్రాఫిక్ నియంత్రణ వంటి పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని, అందువల్ల పోలింగ్ తేదీని మార్చాలని జిల్లా కలెక్టర్ ఎస్ఈసీకి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిని పరిశీలించిన ఎస్ఈసీ, పోలింగ్‌ను ఒక రోజు వాయిదా వేసింది.

కొత్త షెడ్యూల్ ప్రకారం, అక్టోబర్ 29న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింపు మాత్రం ముందుగా ప్రకటించినట్లే అక్టోబర్ 30న ఉదయం 8 గంటల నుంచి యథాతథంగా కొనసాగుతుంది. ఒకవేళ ఎక్కడైనా రీ-పోలింగ్ అవసరమైతే, దానిని అక్టోబర్ 30న నిర్వహిస్తారు. రీ-పోలింగ్ పూర్తయ్యే వరకు తుది ఫలితాలు ప్రకటించవద్దని జిల్లా అధికారులకు ఎస్ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ఇక ఎన్నికల ప్రచార గడువులో ఎలాంటి మార్పు లేదు. ఇతర పట్టణ స్థానిక సంస్థలతో పాటే విజయనగరంలోనూ అక్టోబర్ 26 సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి తెరపడనుంది.

ఉద్ధవ్‌పై ఎన్డీయే ఎదురుదాడి..

శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే చేసిన 'అధికార మార్పిడి', 'కాషాయ గుర్తింపు' వ్యాఖ్యలపై ఎన్డీయే కూటమి నేతలు తీవ్రంగా స్పందించారు. ఆయన మాటలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని, తిరస్కరించడం ఖాయమని స్పష్టం చేశారు. ముంబైలోని చరిత్రాత్మక ఛత్రపతి శివాజీ మహారాజ్ పార్క్‌లో దసరా సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఉద్ధవ్ థాకరే ఈ వ్యాఖ్యలు చేశారు.

అసలేం జరిగింది?

దసరా ర్యాలీలో ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ.. తాము అధికార మార్పిడి కోసమే ఇక్కడకు వచ్చామని ప్రకటించారు. ప్రజా ప్రయోజనాలను విస్మరించిన ఏ ప్రభుత్వాన్నైనా మార్చాల్సిందేనని అన్నారు. "కాషాయం మా గుర్తింపు. దానిని ఎవరూ మా నుంచి దొంగిలించలేరు. ఈ పవిత్ర కాషాయ పతాకాన్ని మహారాష్ట్ర అసెంబ్లీపైనే కాకుండా, ఢిల్లీ పీఠంపై కూడా ఎగరేయాలి" అని ఉద్ఘాటించారు.

ఎన్డీయే నేతల ఘాటు స్పందన

ఉద్ధవ్ థాకరే వ్యాఖ్యలపై ఎన్డీయే నేతలు తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగారు. బీజేపీ ఎమ్మెల్యే రామ్ కదమ్ మాట్లాడుతూ "ఉద్ధవ్ ప్రసంగంలో 'ఆపరేషన్ టైగర్ 3' భయం స్పష్టంగా కనిపించింది. హిందుత్వాన్ని వదిలిపెట్టాననే పశ్చాత్తాపం ఆయన మాటల్లో కొట్టొచ్చినట్లు కనపడింది. అందుకే పదేపదే కాషాయం అనే పదాన్ని, ఛత్రపతి శివాజీ మహారాజ్ పేరును ఉచ్చరించారు" అని అన్నారు. సనాతన ధర్మాన్ని కించపరుస్తూ, కాషాయానికి ఉగ్రవాదాన్ని ముడిపెట్టే రాహుల్ గాంధీతో చేతులు కలపడం, అఫ్జల్ గురును కీర్తించే ఉమర్ ఖలీద్ వంటి వారికి మద్దతివ్వడం ఉద్ధవ్ థాకరే ద్వంద్వ వైఖరికి నిదర్శనమని రామ్ కదమ్ విమర్శించారు.

శివసేన అధికార ప్రతినిధి షైనా ఎన్సీ స్పందిస్తూ, "ఉద్ధవ్ 'స్కార్ఫ్ ధరించే' హిందుత్వం వద్దంటున్నారు. కానీ 2019లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నప్పుడు 'టోపీ ధరించే' హిందుత్వాన్ని స్వీకరించారు కదా?" అని ప్రశ్నించారు. "బాలాసాహెబ్ థాకరే గర్వంగా హిందువులమని చెప్పమన్నారు. కానీ ఉద్ధవ్ మాత్రం గర్వంగా అధికార మార్పిడి కోసం పనిచేయాలని చెబుతున్నారు. ఒకరిది నిజమైన హిందుత్వం అయితే, మరొకరిది నకిలీ సెక్యులరిజం" అని ఆమె తెలిపారు. శివసేన రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవరా మాట్లాడుతూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు, పౌరులకు ఉంటుందని, అయితే ఉద్ధవ్ ఉపయోగించిన భాష ఆమోదయోగ్యం కాదని అన్నారు. "ఫ్రాన్స్, అల్బేనియా, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాలతో పరిస్థితులను పోల్చడం ద్వారా అశాంతి, హింసను ప్రేరేపించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని భారత ప్రజలు ఎప్పటికీ అంగీకరించరు. మార్పు తీసుకురావాలనుకుంటే ఎన్నికల ద్వారా, ప్రజల ఓట్లతో రావాలి కానీ ఇలా కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు.

'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తే సహించం..

-మొదటిపేజీ తరువాయి

విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.

శాంతిభద్రతలతోనే అభివృద్ధి, పెట్టుబడులు

రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. "భద్రత, భరోసా ఉన్న చోటకే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఆధునిక నేరాలకు టెక్నాలజీతో చెక్

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. "ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో 'ఈగల్' బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అమరుల త్యాగాలకు అసలైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం 'షహీద్ పుస్తక్ టోలీ', 'అమరులు వారు' పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ, ఆక్టోపస్ విభాగాల ఆధునిక ఆయుధాల గురించి అడిగి తెలుసుకున్నారు.

మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర

భారత్ తమ దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేసింది. లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమిల్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 13న ఆయన చేసిన ప్రసంగానికి సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డింగ్ తాజాగా బయటకు రావడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది. "దక్షిణాసియాలో అణు నిరోధకత, వ్యూహాత్మక స్థిరత్వం" అనే అంశంపై ప్రసంగించిన మజర్ జమిల్.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌ను ప్రస్తావిస్తూ "డోభాల్ డాక్ట్రిన్"ను అమలు చేస్తూ పాకిస్థాన్‌ను బలహీనపరిచేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి ఉగ్రవాద సంస్థలకు భారత్ మద్దతిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ముక్తి వాహినికి, 1980లలో ఎల్టీటీఈకి భారత్ మద్దతు ఇచ్చిందని, అలాగే 2001-2014 మధ్య ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దులో అనేక కాన్సులేట్లను నడిపిందని ఆయన చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు. భారత్ అణు విధానాన్ని కూడా జమిల్ తీవ్రంగా విమర్శించారు. భారత్ ప్రకటించిన 'నో ఫస్ట్ యూజ్' (మొదటగా అణ్వస్త్రాలను ప్రయోగించం) విధానం కేవలం ఒక దౌత్యపరమైన బూటకమని కొట్టిపారేశారు. గతేడాది 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత్.. అణు, సంప్రదాయ వార్‌హెడ్‌లను మోసుకెళ్లగల బ్రహ్మోస్ క్షిపణులను ఉపయోగించిందని ఆరోపించారు. అయితే, బ్రహ్మోస్ కేవలం సంప్రదాయ వార్‌హెడ్‌లను మాత్రమే మోసుకెళ్లగలదని, అది వ్యూహాత్మక బలగాల పరిధిలోకి రాదని భారత వర్గాలు గతంలోనే స్పష్టం చేశాయి. భారత్‌కు న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్ (ఎన్ఎస్‌జీ) మినహాయింపును అంతర్జాతీయ సమాజం సమీక్షించాలని జమిల్ డిమాండ్ చేశారు. పురాణాలను జాతీయ శక్తితో ముడిపెట్టే ప్రమాదకరమైన భావజాలం భారత సైనిక ఆలోచనా విధానంలో ఉందని, ఇది ఈ ప్రాంత భద్రతకు పెను ముప్పుగా పరిణమించిందని ఆయన వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య కొంతకాలంగా ఉగ్రవాదం, అణు విధానాలపై ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆఫ్ఘన్ గడ్డపై నుంచి తమపై దాడులు చేస్తున్న ఉగ్రవాదులకు భారత్ మద్దతిస్తోందని పాక్ ఆరోపిస్తుండగా.. తమ దేశంలో దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఆశ్రయం కల్పిస్తోందని భారత్ బలంగా వాదిస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ వ్యూహాత్మక ప్రణాళికల విభాగానికి మాజీ అధిపతి అయిన జమిల్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో రహస్యాల లీక్..

దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు బ్యాంకుల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో కీలక సమాచారం బయటకు వెళ్లినట్లు అంతర్గత విచారణలో వెల్లడైంది. బ్యాంకుకు చెందిన ఇద్దరు సీనియర్ అధికారులు వ్యాపార వ్యూహాలు, మార్కెట్‌పై ప్రభావం చూపగల సమాచారాన్ని బయటి వ్యక్తులకు చేరవేసినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంపై విచారణ ఇంకా కొనసాగుతోంది. బ్యాంకులోని కొన్ని కీలక విభాగాలకు బాధ్యత వహిస్తున్న ఈ అధికారులపై అనుమానాలు రావడంతో అంతర్గత విచారణ ప్రారంభించారు. సమాచారం దుర్వినియోగమైందా? దాని వల్ల బ్యాంకుకు లేదా మార్కెట్‌కు ఏమైనా నష్టం జరిగిందా? అనే అంశాలపై పరిశీలిస్తున్నారు. విచారణలో గుర్తించిన విషయాలను ఉన్నతాధికారులతో పాటు బోర్డులోని కొందరు సభ్యులకు ఈ ఏడాది ప్రారంభంలోనే తెలియజేసినట్లు సమాచారం. సంబంధిత అధికారులకు కూడా విచారణ వివరాలు అధికారికంగా తెలిపినట్లు తెలుస్తోంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధి అంతర్గత విచారణ జరుగుతున్న విషయాన్ని ధ్రువీకరించారు. అయితే, విచారణలో వెల్లడైన అంశాలు, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల వివరాలపై స్పందించలేదు. విచారణ పూర్తయ్యాక వెల్లడయ్యే అంశాల ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నైతిక విలువలు, పాలనా ప్రమాణాల విషయంలో రాజీ పడబోమని బ్యాంకు స్పష్టం చేసింది. ఈ పరిణామం బ్యాంకుకు కీలకమైన సమయంలో చోటుచేసుకుంది. ఈ నెల 27న అనూప్ బాగ్చీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సీఈఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రత్యర్థి ఐసీఐసీఐ గ్రూపులో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయనకు ఈ పరిణామాలు సవాలుగా మారే అవకాశముంది. ఇటీవల బ్యాంకులో ఉన్నతస్థాయి మార్పులు కూడా చోటుచేసుకున్నాయి. మార్చిలో అప్పటి ఛైర్మన్ చక్రవర్తి వ్యక్తిగత విలువలకు, బ్యాంకులోని కొన్ని విధానాలకు మధ్య విభేదాలున్నాయని పేర్కొంటూ రాజీనామా చేశారు. అయితే, ఆందోళనలకు ఆధారాలు లేవని బ్యాంకు నియమించిన స్వతంత్ర న్యాయ సమీక్ష తెలిపింది. ప్రస్తుత సీఈఓ శశిధర్ జగదీశన్ మరోసారి పదవిలో కొనసాగేందుకు ఆసక్తి చూపలేదు. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ కైజాద్ భరూచా కూడా డిసెంబరు చివర్లో వైదొలగాలని నిర్ణయించుకున్నారు.

ఏపీ మున్సిపల్ ఎన్నికలు: ఎస్ఈసీకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు, అభ్యర్థుల జాబితా వాయిదా

-మొదటిపేజీ తరువాయి

ఉండలేవని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఫిర్యాదులు అందిన ప్రాంతాల్లో వాటిని పరిశీలించి, నామినేషన్ల స్వీకరణకు అవకాశం కల్పించాలా వద్దా అనే దానిపై రేపటి లోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. అవసరమైతే జిల్లా కలెక్టర్ ఎదుట నామినేషన్లు వేసే అవకాశం కల్పించాలని సూచించింది.

ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై అక్టోబర్ 27న తమకు నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఎస్ఈసీని ఆదేశిస్తూ, తదుపరి విచారణను అదే రోజుకు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇప్పుడు అందరి దృష్టి రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకోబోయే నిర్ణయంపైనే కేంద్రీకృతమైంది.

దసరా వేళ తెలంగాణలో దుమ్మురేపిన లిక్కర్ సేల్స్..



-మొదటిపేజీ తరువాయి

విక్రయించిన మద్యం రకాలలో, ఈ నాలుగు రోజుల్లో 6,83,000 కేసుల హార్డ్ లిక్కర్ అమ్ముడైంది. బీరు విక్రయాలు మరింత ఎక్కువగా, 10,44,000 కేసులకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంగానే బీరు వినియోగం అధికంగా ఉంటుందని ఈ గణాంకాలు మరోసారి ధృవీకరించాయి. అక్టోబర్ 19 వరకు మొత్తం అక్టోబర్ నెలలో రూ.2,055 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత నెలలతో పోలిస్తే, సెప్టెంబర్ నెలలో రూ.3,209 కోట్లు, ఆగస్టు నెలలో రూ.3,482 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. దసరా పండుగ కారణంగా అక్టోబర్ నెలలో కూడా అమ్మకాలు భారీగానే నమోదయ్యే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గత దసరా పండుగతో పోలిస్తే ఈసారి అమ్మకాలు పెరిగాయి. గత దసరా సమయంలో నాలుగు రోజుల్లో రూ.698 కోట్ల విలువైన మద్యం అమ్ముడవగా, ఈసారి రూ.755 కోట్ల 14 లక్షలకు చేరుకోవడం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,620 వైన్ షాపులు, సుమారు 1,200 బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బుల ద్వారా ఈ మద్యం విక్రయాలు జరుగుతాయి. ఈ మద్యం మొత్తం తెలంగాణలో ఉన్న 17 మద్యం డిపోల నుంచి సరఫరా అవుతుంది. ఎక్సైజ్ శాఖ ద్వారా లభించే ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన వనరులలో ఒకటి. సంక్షేమ కార్యక్రమాలకు, ఇతర ప్రభుత్వ ప్రయోజిత పథకాలకు నిధులు సమకూర్చడంలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తుంది. రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ తర్వాత అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే శాఖగా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నిలుస్తుంది. ఈ కారణంగానే ప్రభుత్వాలు మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటాయి. ఈ పండుగ సీజన్ అమ్మకాలు ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చినట్లు తెలుస్తోంది.

కర్తవ్యంలో... పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి..!!

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జిల్లా కలెక్టర్, జడ్జ్ లు, జిల్లా ఎస్పీ, మరియు జిల్లా అదనపు ఎస్పీ పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని రక్షిస్తే, అంతర్గతంగా పోలీసులు శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, వారి కుటుంబాలకు సమాజం అండగా నిలవాలని అన్నారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలు తమ కుటుంబాలతో ఆనందంగా గడుపుతున్న సమయంలోనూ పోలీసులు ప్రజల భద్రత కోసం విధులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలను అరికట్టేందుకు పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ నియంత్రణ, మహిళల భద్రతకు సంబంధించిన అంశాల్లో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఎంతో తగ్గుదల నమోదైందని తెలిపారు. పోలీసుల సమర్థవంతమైన చర్యలు, నిరంతర కృషి వల్లే ఈ పురోగతి సాధ్యమైందని పేర్కొంటూ జిల్లా ఎస్పీతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడఖ్‌లో చైనా దళాలతో జరిగిన ఘర్షణలో 10 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరమరణం పొందారని గుర్తుచేశారు. వారి త్యాగాలకు నివాళులర్పిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు అంకితభావంతో పనిచేస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా సహాయం అందించడంతో పాటు, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను ప్రజలకు తెలియజేసేందుకు అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులర్పిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అదనపు ఎస్పీ అంకిత సురానా, ఆర్డీఓ సువర్ణ, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, పుట్టపర్తి డీఎస్పీ మాణిక్యరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్షన్స్ ఆఫీసర్ల... కర్తవ్యం కరెక్ట్‌గా ఉండాలి..!!



-మొదటిపేజీ తరువాయి

చట్టంలో లేదా రూల్‌బుక్‌లో ఏమి రాసి ఉందో అదే అమలు చేయాలి; మీ స్వంత సలహాలు, ఆలోచనలు లేదా వ్యక్తిగత అభిప్రాయాలకు తావులేదన్నారు. పోలింగ్ బూత్ మీ చేతిలో ఉంటుందని, పోలింగ్ ప్రారంభమైన సమయం నుండి సీలింగ్ పూర్తయ్యే వరకు అక్కడ జరిగే ప్రతి ఒక్క కార్యకలాపానికి మీదే పూర్తి బాధ్యత అన్నారు. పోలింగ్ బూత్ పరిధిలో ఉండే పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, మరియు హెల్పర్ల సహాయంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే లేదా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఎన్నికల విధులకు నిజమైన అనారోగ్య సమస్యలు లేదా అత్యవసర పరిస్థితులు ఉంటేనే మినహాయింపులు పరిశీలించబడతాయని, సాధారణ కారణాలతో మినహాయింపులు కోరవద్దన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందిలో ఎక్కువ ఉపాధ్యాయులే కాబట్టి, వీలైనంత వరకు సెలవు దినాల్లోనే శిక్షణలు నిర్వహించబడతాయన్నారు. పీఓ హ్యాండ్‌బుక్‌ను ఎండ్-టు-ఎండ్ క్షుణ్ణంగా చదివి, ఏ కార్యకలాపాన్ని ఎలా చేయాలో ముందే అవగాహన చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, కావున ప్రతి ఒక్కరూ నిబంధనలకు లోబడి, ఎన్నికలు స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా జరిగేలా సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ వాడుకునే సౌకర్యం కల్పించబడుతుందని, విధుల్లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈరోజు విత్ డ్రాయల్, నామినేషన్ ప్రక్రియ ఉంది కాబట్టి, మరో 2 రోజుల్లో పోస్టల్ బ్యాలెట్లు ప్రింట్ అయి వస్తాయని, తదుపరి శిక్షణ ఎప్పుడనేది త్వరలో మీకు తెలియజేస్తామన్నారు. ప్రతి మున్సిపాలిటీ లేదా మున్సిపల్ కార్పొరేషన్‌లో కౌంటింగ్ సెంటర్ ఫైనలైజ్ చేయడం జరిగిందని, అక్కడే పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించిన వివరాలు అక్కడ అందిస్తారని, మీ ఓటు అక్కడే వేసేలా ఫెసిలిటేషన్ ఉంటుందన్నారు. ఎక్కడైతే మీ ఓటు ఉందో, ఆ మున్సిపాలిటీలోనే ఓటు వేయడానికి ఏర్పాట్లు ఉంటాయని, ఓటు ఎక్కడ ఉంటే అక్కడే ఓటు వేయాలన్నారు. ఎలక్షన్ రోజు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా సెలవు డిక్లేర్ చేయబడతాయి కాబట్టి ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ రిటైర్డ్ ఎస్డీసి గోవిందరాజులు ఎన్నికల్లో ఏం చేయాలి, ఏం చేయకూడదు అనేది శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఆనంద్, జిల్లా ఆడిట్ రిజిస్ట్రార్ భార్గవ్, డిఈఓ అయూబ్ హుస్సేన్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, ప్రిసైడింగ్ ఆఫీసర్స్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎల్ కేసు: పినరయి విజయన్ కుటుంబానికి సుప్రీంకోర్టులో ఊరట

సీఎంఆర్ఎల్-ఎక్సాలాజిక్ అవినీతి కేసులో కేరళ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత పినరయి విజయన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. విజయన్, ఆయన కుమార్తె వీణ, అల్లుడు పీఏ మహమ్మద్ రియాస్‌లపై కేరళ విజిలెన్స్ విభాగం చేస్తున్న దర్యాప్తుపై వారం రోజుల పాటు స్టే విధిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈరోజు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దసరా సెలవుల సందర్భంగా ప్రత్యేకంగా సమావేశమైన జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఎఫ్ఐఆర్‌ను సవాలు చేసేందుకు పిటిషనర్లకు అవకాశం నిరాకరిస్తూ కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. ఈ కేసులో వారం రోజుల్లోగా హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించి అప్పీల్ చేసుకునేందుకు వారికి అనుమతి ఇచ్చింది. కోచిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) నుంచి వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ సంస్థకు ఎలాంటి సేవలు అందించకుండానే రూ. 2.78 కోట్లకు పైగా అక్రమంగా చెల్లింపులు జరిగాయనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఈడీ ఇచ్చిన సమాచారం ఆధారంగా కేరళ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో (వీఏసీబీ) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అయితే, తాము ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయడం లేదని, కేవలం దర్యాప్తును మాత్రమే వారం పాటు నిలిపివేస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీరుపై కూడా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "చట్టబద్ధమైన పరిమితులను దాటి జోక్యం చేసుకోవద్దు" అని హెచ్చరించింది. తదుపరి మధ్యంతర ఉత్తర్వులపై కేరళ హైకోర్టు స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది.

సంపాదకీయం

దక్షిణాదిలో కాక్రోచ్ ఉద్యమాలకు జీరో క్రేజ్

ఢిల్లీ కేంద్రంగా జాతీయ స్థాయిలో సంచలనం సృష్టిస్తూ, ఉత్తరాది ప్రసార మాధ్యమాల్లో రోజంతా అగ్రస్థానంలో నిలుస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమాలు దక్షిణాది రాష్ట్రాలకు వచ్చేసరికి పూర్తిగా నిస్తేజంగా మారాయి. ఢిల్లీ విధుల్లో సామాజిక మాధ్యమాలు, డిజిటల్ మిమ్‌ల ఆధారంగా సాగుతున్న ఈ వినూత్న పొలిటికల్ ట్రెండ్స్‌ను నేషనల్ మీడియా సర్వస్వంగా భావించి ప్రసారం చేస్తున్నప్పటికీ, దక్షిణాదిలో మాత్రం దీనికి కనీస ఆదరణ కూడా లభించడం లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి ప్రధాన దక్షిణ భారత ప్రాంతాల్లో ఈ ఉద్యమం కనీస ప్రభావం చూపలేక చతికిలబడింది. ఇక్కడి స్థానిక మీడియా సంస్థలు అక్కడక్కడ కొన్ని వార్తలు ప్రచురించే ప్రయత్నం చేసినా, సాధారణ ప్రజానీకం, యువత దీనిని ఏమాత్రం పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు.ఢిల్లీ , ఉత్తరాదిలోని ప్రధాన నగరాల్లో భారీగా వైరల్ అవుతున్న ఈ ట్రెండ్‌ను దక్షిణాది సమాజం, ముఖ్యంగా ఇక్కడి యువత పూర్తిగా తిరస్కరించడానికి ఇక్కడి ప్రత్యేకమైన సామాజిక, ఆర్థిక పరిస్థితులే ప్రధాన కారణమని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉత్తరాదిలోని రాజకీయ వాతావరణం, అక్కడి నిరుద్యోగ నిరసన తీరుకు, దక్షిణాది యువత ఆలోచనా ధోరణికి మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉంది. కాలక్షేపం కోసమో లేదా సోషల్ మీడియాలో సంచలనం కోసమో చేసే ఉద్యమాల కంటే.. తమ ఉజ్వల భవిష్యత్తు, నైపుణ్యాభివృద్ధి , ఆర్థిక స్వావలంబనే ప్రాథమిక లక్ష్యమని భావించే దక్షిణాది యువత ప్రాగ్మాటిక్ ఆలోచనా విధానమే ఈ కాక్రోచ్ ఉద్యమాలు ఇక్కడ అడుగుపెట్టకుండా నిరోధించింది. దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులు సుదీర్ఘకాలంగా సమాచార సాంకేతిక రంగం , తయారీ రంగం, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు , స్టార్టప్ రంగానికి కేంద్రబిందువులుగా ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో యువత తమ దృష్టినంతా కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , కొత్త నైపుణ్యాల అప్‌గ్రేడేషన్ . ఐటీ, గ్లోబల్ పరిశ్రమల్లో అవకాశాల సాధనపైనే నిలుపుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ నిరసనల పేరిట కాలం వృథా చేసుకోవడం కంటే, గ్లోబల్ మార్కెట్‌లో తమ అర్హతలను పెంచుకోవడం మరియు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు.దక్షిణాదిలో ప్రాంతీయ రాజకీయ చైతన్యం చాలా బలంగా ఉంటుంది. తమిళనాడులోని ద్రవిడ సిద్ధాంతం, తెలంగాణ-ఆంధ్రప్రదేశ్‌లలోని బలమైన స్థానిక ప్రాంతీయ పార్టీలు, శ్రేణుల నిర్మాణం కారణంగా.. బయటి నుంచి దిగుమతి అయ్యే డిజిటల్ పొలిటికల్ సటైర్ ఉద్యమాలకు ఇక్కడ స్వతంత్ర స్పేస్ లభించడం లేదు. క్షేత్రస్థాయి సమస్యలు, సంక్షేమ పథకాలు, ఉద్యోగ నోటిఫికేషన్లు మరియు ప్రాజెక్టుల పురోగతిపైనే ఇక్కడి రాజకీయ చర్చలు నడుస్తాయి తప్ప, ఢిల్లీ వీధుల్లో పుట్టుకొచ్చే తాత్కాలిక మిమ్ ట్రెండ్స్ ఇక్కడి ప్రజల మద్దతును పొందలేవు.ఢిల్లీలో పుట్టిన కాక్రోచ్ జనతా పార్టీ ప్రధానంగా ఎక్స్ , ఆన్‌లైన్ నిరసనలకు పరిమితమైన ఒక ట్రెండ్ మాత్రమే. దక్షిణాది యువత డిజిటల్ మాధ్యమాలను విజ్ఞానార్జనకు, గిగ్ ఎకానమీలో అవకాశాలకు, లేదా వినోదానికి మాత్రమే ఉపయోగిస్తున్నారు తప్ప, తమ భవిష్యత్తును పణంగా పెట్టి అర్థం లేని ఉద్యమాల వెనుక పరిగెత్తడం లేదు. పొరుగున ఉన్న విద్యార్థులు, యువత నైపుణ్య ఆధారిత కోర్సులు, పోటీ పరీక్షల శిక్షణపై దృష్టి సారించడాన్ని ఇక్కడ ప్రాధాన్య అంశంగా చూస్తున్నారు. దక్షిణాదిలో యూత్ ఎందుకు వీటిపై ఆసక్తి చూపడం లేదో పరిశీలిస్తే.. ఇక్కడి యువత ఎప్పుడూ ఖాళీగా ఉండరనే వాస్తవం స్పష్టమవుతుంది. ఐటీ రంగాలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, పారిశ్రామిక కారిడార్లు, సాంకేతిక , సేవారంగాలు విస్తరించి ఉన్న దక్షిణ భారతదేశంలో యువత తమ కెరీర్ నిర్మాణమే ధ్యేయంగా అడుగులు వేస్తోంది. గ్లోబల్ కాంపిటీషన్ ఎదుర్కొంటూ ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం తీవ్రంగా శ్రమించే యువతకు, ఇలాంటి ప్రయోగాత్మక, వ్యంగ్య రాజకీయ ఉద్యమాల వైపు దృష్టి పెట్టేందుకు సమయం ఉండదు. కేవలం సోషల్ మీడియాలో రీక్రియేషన్ కోసం చూసి వదిలేయడమే తప్ప, వీటిని సీరియస్‌గా తీసుకునేంత ఖాళీ వాతావరణం ఇక్కడ కనిపించదు.అంతేకాకుండా, దక్షిణ భారతదేశంలోని విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాల రాజకీయాల ప్రభావం ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే చాలా తక్కువ. క్యాంపస్‌లలో ప్రత్యక్ష రాజకీయాల ప్రమేయం, యూనివర్సిటీల జోక్యం చాలా వరకు పరిమితంగా ఉంటుంది.విద్యార్థులు చదువు, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు, ఉన్నత చదువుల వైపు దృష్టి సారిస్తారే తప్ప, ఇలాంటి నిరసనలు, అరాచక తరహా ఉద్యమాల వైపు ఆకర్షితులు కారు. కాలేజీ రోజుల్లోనే భవిష్యత్ ప్రణాళికలపై స్పష్టత ఉండే దక్షిణాది విద్యార్థులు, భావోద్వేగాల కంటే కెరీర్ నిలదొక్కుకోవడానికే తొలి ప్రాధాన్యత ఇస్తారు.మరోవైపు, దక్షిణాది రాజకీయ సంస్కృతి కూడా పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఇక్కడ ప్రాంతీయ పార్టీల ప్రభావం, సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆధారిత రాజకీయాలే తప్ప, ఇలాంటి విచిత్రమైన నామకరణాలతో కూడిన ఉద్యమాలు స్థానిక ప్రజలను ఆకట్టుకోలేవు. ఉత్తరాదిలో నిరుద్యోగ నిరాశ నిస్పృహల నుంచి పుట్టుకొచ్చిన కొన్ని వ్యంగ్య ధోరణులు అక్కడ చర్చనీయాంశం కావొచ్చు, కానీ ప్రయోజనాత్మక దృక్పథం కలిగిన దక్షిణ భారతదేశం మాత్రం ఇలాంటి ట్రెండ్స్‌ను ఎప్పుడూ పక్కన పెడుతూ వస్తోంది. మీడియా ఎంతగా హోరెత్తించినా దక్షిణాదిలో కాక్రోచ్ ఉద్యమాలకు జీరో క్రేజ్ దక్కడం వెనుక ఇక్కడి యువత మెచ్యూరిటీ స్పష్టంగా కనిపిస్తోంది. కేవలం కాలక్షేపం కంటెంట్ కంటే తమ ఉజ్వల భవిష్యత్తు, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక స్వావలంబనే ముఖ్యమమని భావించే ఇక్కడి యువత ఆలోచనా విధానమే, ఈ ఉద్యమాలను ఇక్కడ కనీస ప్రభావం కూడా చూపకుండా అడ్డుకుంటోంది.

మోదీ మాటల తూటాలపైనే గురి!



మోదీ ప్రభుత్వం అన్యాయాలు, అక్రమాలను ప్రతిఘటిస్తూ..నాటి ఆయన సూచనలను తు.చ తప్పక పాటిస్తున్నది 'సీజేపీ'! అంటే..ఆ పేరిట ఐక్యమైన భారత యువత! నాడు స్వాతంత్ర్యం కోసం ఉద్యమించినట్టే..నేడు ప్రజాస్వామ్యం కోసం సమైక్యంగా ఉద్యమించింది దేశ యువత! శాంతియుతంగా ఉద్యమిస్తున్న వారి అణచివేతకు మోదీ, అమిత్ షా చేపట్టిన అప్రజాస్వామిక చర్యలు..నాడు స్వాతంత్ర్య ఉద్యమకారులపై క్రూర అణచివేతకు పూనుకున్న బ్రిటిష్ పాలకులను గుర్తుచేస్తున్నాయి! పరీక్ష పేపర్ల లీకేజీకి కారకుడైన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కోరినట్టే..13 కోట్ల మంది ఓటర్లను తొలగించిన సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాను కోరుతూ శాంతియుత నిరసనకు దిగింది యువత!-'ఓటర్ల లిస్టు నుంచి ఒక ఓటరు పేరు తొలగించడమంటే ఒక వ్యక్తి దేహం నుంచి అతని ఆత్మను తొలగించడమే!-నోటీసు ఇవ్వకుండా బతికున్న ఓటరును తొలగించడం రాజ్యాంగ విరుద్ధమే'నని ఉద్ఘాటించారు జస్టిస్ ఉజ్జల్ భుయాన్. నోటీసులు ఇవ్వకపోవడమే కాకుండా, సహ ఈసీలు సుఖ్‌బీర్ సింగ్, వివేక్ జోషిల అభ్యంతరాలను కూడా లెక్కచేయక, చట్టబద్ధంగా మార్చవలసిన 'ఫారమ్ 6-7-8'లను ఏకపక్షంగా మార్చి, 14 శాతం ఓటర్లను తొలగించడం జ్ఞానేశ్ అతి పెద్ద అప్రజాస్వామిక చర్య! ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ రితికా చోప్రా ఏడాదిపాటు పరిశోధించి-'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ద్వారా జ్ఞానేశ్ గుట్టును రట్టు చేయడంతో దేశం ఉలిక్కిపడింది! ఈ కుట్ర గురించి ప్రతిపక్షాలు, సీజేపీ సంధిస్తున్న ఏ ఒక్క ప్రశ్నకూ జవాబు చెప్పలేక, మౌనం వహించడం ద్వారా జ్ఞానేశ్ తప్పులను అంగీకరించకనే అంగీకరించినట్లయ్యింది మోదీ సర్కార్.

అసలీ తప్పుల్ని జ్ఞానేశ్ చేత చేయించింది మోదీ, అమిత్ షాలేనని సీజేపీ సహా బీజేపేయేతర పార్టీలన్నీ ముక్తకంఠంతో చెప్తున్నాయి! ఐనా సరే సదరు ఆరోపణలు అవాస్తవాలను సహేతుకంగా నిరూపించి, ప్రజాస్వామ్యం బతికే ఉన్నదని ప్రజలకు విశ్వాసాన్ని కలిగించాల్సిన మోదీ ప్రభుత్వం-తమను నిలదీసిన ప్రత్యర్థులను కేసులతో, తమ గుట్టును రట్టు చేస్తున్న జర్నలిస్ట్‌లను చిత్రహింసలతో, శాంతియుత నిరసనకారులను పోలీసులతోనే కాకుండా ప్రైవేట్ గూండాలతో చితగ్గొట్టిస్తూ..అధికారాన్ని నిలబెట్టుకుంటున్నారు.

కార్పొరేట్ల కోసం పరిశ్రమిస్తున్న తమ పార్టీ, ప్రజాభిమానంతో గద్దెనెక్కడం అసాధ్యమన్న వాస్తవం మోదీ, అమిత్ షాకు తెలుసు! అందుకే రాజ్యాధికారం కోసం పలు మాయోపాయాలను రూపొందించుకున్నది బీజేపీ. ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని అదృశ్యం చేసే అతి పెద్ద కుట్ర ఏమంటే? తమ ఈసీ జ్ఞానేశ్ ద్వారా బీజేపీ వ్యతిరేక ఓట్లను కోట్లలో తొలగించడం-తమ ఈవీఎంల రిగ్గింగ్‌కు తోడ్పడేలా లక్షలాది దొంగఓట్లను చేర్పించడం ద్వారా ఎట్టిపరిస్థితుల్లోనూ, ఎప్పటికీ బీజేపీనే గద్దెనెక్కించే దిశగా ఎన్నికల ప్రక్రియను హైజాక్ చేశారు మోదీ, అమిత్ షా!ఈ ప్రమాదం నుంచి భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కదనరంగంలో దూకింది సీజేపీ! నాడు మన్‌మోహన్ ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా యువతను కదం తొక్కించిన నాటి మోదీ మాటల తూటాలనే నేడు ప్రభుత్వానికి గురిపెట్టింది సీజేపీ! వీరోచిత సీజేపీ వెంటే బీజేపీయేతర పార్టీలన్నీ కదం తొక్కుతున్నాయ్! విజయీభవ సీజేపీ! అభీష్ట సిద్ధిరస్తు సీజేపీ!

రాహుల్ అమెరికన్ ఎత్తుగడలు



నీట్ పరీక్షల అవకతవకలను నిరసిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ జూన్-జూలై నెలల్లో ప్రారంభించిన ఉద్యమానికి అనూహ్యమైన, అపూర్వమైన స్పందన రావడం తెలిసిందే. స్పందించిన వారిలో అత్యధికులు యువతీయువకులు. విద్యాశాఖ మంత్రి రాజీనామాను సాధించడంతో సీజేపీ ప్రతిష్ట ఆకాశాన్నంటింది. ఆ వెంటనే వారు స్కూ ల్ ఠీక్ కరో కార్యక్రమాన్ని చేపట్టి, విద్యారంగం పరిస్థితి ఎంత అధ్వానంగా ఉన్నదో వీడియో ఆధారాలతో దేశం ముందుకు తేవడంతో వారి పట్ల గౌరవం మరింత పెరిగింది. ఆ కార్యక్రమం సాగుతుండగానే ఓటర్ల జాబితా సవరణ ఒక కుంభకోణంగా వెల్లడి కావడంతో దానిని సీజేపీ సీరియస్‌గా తీసుకుని యువతను భారీ ఎత్తున కదిలించింది. ఇట్లా వరుసగా జరిగిన ఆందోళన కార్యక్రమాల్లో వారెక్కడా రాజీపడకపోవడం, తీవ్రమైన పోలీస్ అణచివేతలకు భయపడకపోవడం, మోదీ ప్రభుత్వాన్ని సాహసోపేతంగా ధిక్కరిస్తూ ఉండడంతో యువతరంతోపాటు సమాజానికి కూడా ఒక కొత్త ఆశా కిరణంగా రూపు తీసుకోసాగారు. సరిగ్గా ఇక్కడ మొదలయ్యాయి రాహుల్‌గాంధీ ఎత్తుగడలు. కాక్రోచ్‌లు జరుపుతూ వస్తుండిన కార్యక్రమాలను (స్మూళ్ల సమస్య మినహా) కాంగ్రెస్ కూడా చేసినప్పటికీ అవి ఒక పరిమిత స్థాయిలో రొటీన్‌గా సాగి మిగిలిపోయాయి. అందుకు కారణం కాంగ్రెస్ పట్ల విశ్వాసమన్నది ఎప్పటి నుంచో సన్నగిల్లుతుండటం. ఇటువంటి పరిస్థితుల మధ్య రాహుల్ గాంధీ బృందానికి, దేశ యువతరం కాక్రోచ్‌ల వైపు మళ్లటం, వారి ఆకర్షణ క్రమంగా విస్తరిస్తుండటం సమస్యగా మారింది. దానితో సీజేపీని తమ దారికైనా తెచ్చుకోవాలి, లేదా ఆ సంస్థకు ఏవో ముద్రలు వేసి బదనాం చేయాలనే ఎత్తుగడలు మొదలుపెట్టారు. వారు లొంగి వచ్చే అవకాశాలు కనిపించకపోవడంతో సీజేపీ అనేది బీజేపీకి బీ-టీమ్ అనే ప్రచారాలు మొదలుపెట్టారు. ఆ సంస్థలోని ముఖ్యులు కొందరు లోగడ ఆప్‌లో పని చేసిన వారైనందున 'ఆప్‌కు బీ-టీమ్' అని కూడా అన్నారు. కానీ అవేవీ పనికిరాలేదు. ఆ విధంగా రాహుల్ ఎత్తుగడలు విఫలమయ్యాయి. ఉదాహరణకు సీజేపీ, ఏఐఎస్ఏ చేపట్టిన మొదటి అంశం పరీక్షా పత్రాల లీక్ కాగా, అది ప్రస్తుత బీజేపీ హయాంలోనే గాక లోగడ కాంగ్రెస్ పాలనలోనూ జరిగిందని వారు గుర్తు చేశారు. అదే విధంగా 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమం మొదలుపెట్టినప్పుడు, ప్రభుత్వ పాఠశాలల తీవ్రమైన దుస్థితి కాంగ్రెస్ పాలన రోజుల నుంచి నేటికీ కొనసాగుతున్నదని విమర్శలు చేశారు. ఆందోళనల అణచివేత ఏదో ఒక స్థాయిలో బీజేపీ కన్నా ముందు కూడా కనిపించిందన్నారు. దానితో ఇటీవల ఒక కొత్త ఎత్తు మొదలుపెట్టారు. అది ద్విముఖవ్యూహం. ఏకకాలంలో ఒకవైపు సీజేపీపై ఎవరికో బీ-టీమ్ అనే ప్రచారం చేస్తూ, మరొకవైపు వారిని మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నించడం. ఆ విధంగా ప్రచారమన్నది యథాప్రకారం సాగిస్తూనే, తమ నిరసన కార్యక్రమాలకు సీజేపీని ఆహ్వానించడం మొదలుపెట్టారు. సీజేపీపై అణచివేతలను ఖండించారు. యువతరం తన ఉద్యమాన్ని కొనసాగించాలన్నారు. వారికి తాము మద్దతుగా నిలుస్తామన్నారు. ఇంకా అటువంటివే. తమ గత వారపు నిరసన ప్రదర్శనలో ఏఐఎస్ఏ అధ్యక్షురాలు నేహా బోరా పాల్గొనడంతో రాహుల్‌కు సీజేపీ విషయమై కూడా కొత్త ఆశలు కలిగాయి. ఆ సంస్థ నాయకత్వానికి రాయబారాలు పంపారు. కానీ ఇవేమీ కూడా కాక్రోచ్ నాయకత్వ వైఖరిని మార్చలేకపోయాయి. మొదట నేహా బోరా తాము కాంగ్రెస్ నిరసనలో పాల్గొనడం సర్ సమస్యకు పరిమితమైనదే తప్ప, ఆ పార్టీతో కలిసే ప్రసక్తి లేదని స్పష్టంచేశారు. ఆ తర్వాత సీజేపీ కన్వీనర్ అభిజీత్ దీప్కే కూడా కాంగ్రెస్ కార్యక్రమంలో బయటి నుంచి ఏకీభవిస్తామని, ఆ పార్టీని వ్యతిరేకించబోమని, అంతేగానీ వారితో కలవబోమన్నారు.

ఈ సంస్థల వైఖరికి స్పష్టమైన కారణాలున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, భారతదేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు కాంగ్రెస్ సహా అన్ని పార్టీలదీ బాధ్యత ఉన్నదన్నది ఈ సంస్థల నాయకులు తరచూ ఎత్తిచూపుతున్న విషయం. ఉదాహరణకు సీజేపీ, ఏఐఎస్ఏ చేపట్టిన మొదటి అంశం పరీక్షా పత్రాల లీక్ కాగా, అది ప్రస్తుత బీజేపీ హయాంలోనే గాక లోగడ కాంగ్రెస్ పాలనలోనూ జరిగిందని వారు గుర్తు చేశారు. అదే విధంగా 'స్కూల్ ఠీక్ కరో' కార్యక్రమం మొదలుపెట్టినప్పుడు, ప్రభుత్వ పాఠశాలల తీవ్రమైన దుస్థితి కాంగ్రెస్ పాలన రోజుల నుంచి నేటికీ కొనసాగుతున్నదని విమర్శలు చేశారు. ఆందోళనల అణచివేత ఏదో ఒక స్థాయిలో బీజేపీ కన్నా ముందు కూడా కనిపించిందన్నారు. అటువంటి స్థితిలో వారు కాంగ్రెస్‌తో చేతులు కలిపి పని చేయడం సాధ్యమయ్యేది కాదు. వాంఛనీయం కూడా కాదు. వారు ఆ పని చేసినట్టయితే యువత దృష్టిలో, ప్రజల దృష్టిలో తమ విశ్వసనీయత దెబ్బతినే ప్రమాదం ఉన్నది. స్వయంగా కాంగ్రెస్ తన విశ్వసనీయతను కోల్పోతున్నప్పుడు వారితో కలవకపోవడమే సరైన నిర్ణయం అవుతుంది. అయితే దీప్కే, నేహా బోరా స్వయంగా స్పష్టం చేసినట్టు 'సర్' అనేది సార్వత్రిక సమస్య అయినందున అందుకు పరిమితమై కాంగ్రెస్‌తో సంఘీభావాన్ని చూపడం వరకు పొరపాటు ఉండదు. పోతే, ఈ సంస్థల కార్యక్రమాలు ఈ రెండు, మూడు అంశాలకు పరిమితమైనవి కావు. వారికి దీర్ఘకాలిక ప్రణాళికలున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ ఒక స్పష్టమైన లెఫ్ట్ ఆఫ్ ద సెంటర్ సామాజిక వేదికగా రూపొందుతుండగా, నేహా బోరా సంస్థ ఒక మార్క్సిస్ట్-లెనినిస్ట్ పార్టీకి అనుబంధమైనది. కాంగ్రెస్ కూడా మొదటి నుంచి లెఫ్ట్ ఆఫ్ ద సెంటర్ పార్టీ అయినా, గత 30 ఏండ్లుగా ఆ మార్గం నుంచి దారి మళ్లుతూ వస్తున్నది. కనుక ఈ సంస్థలకు కాంగ్రెస్‌తో మైత్రి అనేది అసంబద్ధ విషయం.

అయినప్పటికీ, చింతచచ్చినా అధికారపు కోరికల పులుపు చావని రాహుల్‌కు వేస్తూ వస్తున్న ఎత్తుగడల్లో ఒకటి, ఇతర ప్రతిపక్షాలను 'మీరు మాతో లేకుంటే బీజేపీతో ఉన్నట్టే, వారికి బీ-టీమ్ అయినట్టే' అని ఆరోపించడం. కానీ ఈ చవకబారు ఎత్తుగడలు పని చేయడం లేదు. కాంగ్రెస్ వాళ్లు ఇదే మాట బీఆర్ఎస్ గురించి కూడా అనడం తెలిసిందే. ఆప్, టీఎంసీ వంటివి కూడా ఈ ప్రచారానికి గురయ్యాయి. ప్రస్తుతం కాక్రోచ్‌లను కాంగ్రెస్ లక్ష్యం చేసుకున్నారు. తమ అధికారం కోసం వారిని కబలించాలన్నది ఎత్తుగడ. రాహుల్ గాంధీ ప్రదర్శిస్తున్న ఇటువంటి అసమర్థ దుర్జనత్వ ఎత్తుగడలు కూడా 'ఇండి' కూటమి గందరగోళానికి ఒక ముఖ్య కారణం. సీజేపీ విషయానికి వస్తే, ఆ సంస్థపై ఈ తరహా కుయుక్తుల వల్ల తాము యువతరానికి, సమాజానికి మరింత దూరం కాగలమనే వివేకం రాహుల్ గాంధీకి కలుగడంలేదు.

పూలను దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకే ప్రత్యేకం







బతుకమ్మను ఉద్యమంలో భాగం చేసి తెలంగాణ ఉద్యమాన్ని ఉద్ధృతం చేసిన కేసీఆర్

బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దే

మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి । ముత్తయ్య। అక్టోబర్ 21, 2026 : పూలను దేవతలుగా భావించి పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకు ప్రత్యేకమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహిళలంతా ఒకచోట చేరి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూర్వీకులు అందించిన సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసేలా ఇలాంటి వేడుకలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ఉన్న చందనం చెరువు వద్ద మాజీ కార్పొరేటర్ మదారి రమేష్, లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప, జ్ఞానదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాష్ట్రవ్యాప్తంగా మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని ఆమె అన్నారు. చందనం చెరువు వద్ద నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో అంబరాన్నంటాయి. వేలాది మంది మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

బతుకమ్మకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దే

తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు విశేష గుర్తింపు తీసుకొచ్చి, ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బతుకమ్మను ఉద్యమంలో భాగం చేసి, ఈ పండుగ ద్వారా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయడంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతి ఇంటి ఆడపడుచుకు బతుకమ్మ చీరలు అందించారని గుర్తుచేశారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం బతుకమ్మ చీరలు కూడా అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.

బతుకమ్మ సంబరాల్లోనూ కేసీఆర్ పాటలే మారుమోగుతున్నాయి

వినాయక నిమజ్జన వేడుకల నుంచి బతుకమ్మ సంబరాల వరకు తెలంగాణలో ఎక్కడ చూసినా 'సారే కావాలంటున్నారే' వంటి కేసీఆర్‌కు సంబంధించిన పాటలు మారుమోగుతున్నాయని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజల్లో కేసీఆర్‌పై ఉన్న అభిమానానికి, బీఆర్ఎస్ పాలనపై ఉన్న ఆదరణకు ఇవి నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విజయదశమి ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి

ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

దసరా సందర్భంగా బీఆర్ఎస్ నేత సామ మహేందర్ రెడ్డి మర్యాదపూర్వక భేటీ





మన తొలివెలుగు । మహేశ్వరం ప్రతినిధి । ముత్తయ్య। అక్టోబర్ 21, 2026 : చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. దసరా పండుగను పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ఆమెతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. విజయదశమి పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంతోషాలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు.

ముగ్గురు అన్నదమ్ముల ఆత్మీయ కలయిక ప్రత్యేక ఆకర్షణ

దసరా పండుగ సందర్భంగా వాహన పూజ అనంతరం పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డి ఒకేచోట ఆత్మీయంగా కలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని సామ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. ముగ్గురు అన్నదమ్ములు కలిసి కనిపించడంతో పండుగ వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారిందన్నారు. వారి మధ్య ఉన్న సోదరభావం, ఆప్యాయత ఆ కలయికకు ప్రత్యేకతను తీసుకొచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, దుర్గా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు విస్కమూరి నిరంజన్ నేత జన్మదిన వేడుకలు

కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానుల మధ్య వేడుకలు



మన తొలివెలుగు । మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య । అక్టోబర్ 21, 2026: రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు విస్కమూరి నిరంజన్ నేత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిత్యం చిరునవ్వుతో పలకరిస్తూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే నిరంజన్ నేత పుట్టినరోజును కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, ఆప్తులు, అభిమానుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కొంగరి సుభాష్, నిశాంత్, మాజీ సైనికుడు, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి వాసు బాబు తదితరులు నిరంజన్ నేత నివాసానికి చేరుకుని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, స్నేహితులు, అభిమానులు నిరంజన్ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి

జిల్లెలగూడలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఓంకార్ యూత్ అసోసియేషన్ సభ్యులు



మన తొలివెలుగు । మహేశ్వరం ప్రతినిధి । ముత్తయ్య। అక్టోబర్ 21, 2026 : దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఓంకార్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లెలగూడలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. జగజ్జనని దుర్గామాత అన్యాయాన్ని అంతం చేసే శక్తికి, ధర్మాన్ని కాపాడే దైవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. భక్తుల కష్టాలను తొలగించి, వారి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దుర్గామాత కృపతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, సమాజంలో సౌభ్రాతృత్వం, ఐకమత్యం వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు.

సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన సామ్యూల్ రాజ్

మన తొలివెలుగు । మహేశ్వరం ప్రతినిధి । ముత్తయ్య। అక్టోబర్ 21, 2026 : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సామ్యూల్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డికి, కార్తీక్ రెడ్డికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామ్యూల్ రాజ్ మాట్లాడుతూ.. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరికీ నూతనోత్సాహాన్ని అందించి, విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు..



మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్





మన తొలివెలుగు । మహేశ్వరం ప్రతినిధి । ముత్తయ్య । అక్టోబర్ 21, 2026 : మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని దసరా పండుగ సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, బీఆర్ఎస్ నాయకుడు మారుతితో పాటు పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఆప్యాయతను పంచిన లచ్చమ్మ కన్నుమూత

గాంధీనగర్‌లో విషాదఛాయలు

కుటుంబ సభ్యులు శోకసంద్రం



మన తొలివెలుగు । భీమదేవరపల్లి । కదిరె స్వామి । అక్టోబర్ 21, 2026: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి లచ్చమ్మ (బుధవారం) సాయంత్రం 3 గంటలకు అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఇంటి వద్ద చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అందరితో ఆప్యాయంగా ఉంటూ, గ్రామస్తుల అభిమానాన్ని చూరగొన్న లచ్చమ్మ మరణవార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ఆమెకు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆమె మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. లచ్చమ్మ పంచిన ఆప్యాయతలు, మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన జల్‌పల్లి సర్కిల్ బీఆర్ఎస్ నేతలు



మన తొలివెలుగు । మహేశ్వరం ప్రతినిధి । ముత్తయ్య । అక్టోబర్ 21, 2026 : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని జల్‌పల్లి సర్కిల్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జల్‌పల్లి మాజీ సర్పంచ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యంజాల జనార్దన్, నాగేష్ ముదిరాజ్, యంజాల అర్జున్, సూరెడ్డి గోపాల్ రెడ్డి, సత్తిరెడ్డి, సయ్యద్ అబ్బాస్, సూరెడ్డి వినయ్ రెడ్డి, సిద్ధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరి జీవితాల్లో విజయదశమి సరికొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



మన తొలివెలుగు । మహేశ్వరం ప్రతినిధి । ముత్తయ్య। అక్టోబర్ 21, 2026 : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని బడంగ్‌పేట్ సర్కిల్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ నాయకులు గట్టు మైపాల్, కర్రె బల్వంత్‌తో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పెద్దలను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన చిగిరింత పారిజాత నరసింహారెడ్డి





మన తొలివెలుగు । మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య । 21 అక్టోబర్ 2026 : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేం నరేందర్ రెడ్డిని, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును ఆమె కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం వారికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం ద్వారా పార్టీ నాయకుల మధ్య ఆత్మీయతను చాటుకున్నారు.

నాగం తిరుపతిరెడ్డి మాతృమూర్తి మృతి

సుబద్రమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దంపతులు



మన తొలివెలుగు । ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో । అక్టోబర్ 21,2026 : రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగం తిరుపతిరెడ్డి మాతృమూర్తి నాగం సుబద్రమ్మ (82) ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన సతీమణి వాసంతితో కలిసి నాగం తిరుపతిరెడ్డి నివాసానికి వెళ్లి సుబద్రమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి స్వయంగా పాడె మోసి సుబద్రమ్మకు తన నివాళులు అర్పించారు. అనంతరం నాగం తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుబద్రమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట మాజీ జెడ్పీటీసీ భీమయ్య, శివరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఉప్పలమ్మ తల్లికి మొక్కులు చెల్లించిన మాజీ కౌన్సిలర్ కుక్కదూవు సోమయ్య

ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు



మన తొలివెలుగు । యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి । జంగిటి రవీందర్ । అక్టోబర్ 21, 2026 : విజయదశమి, దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ కుక్కదూవు సోమయ్య ఉప్పలమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు కలగాలని ఉప్పలమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండూరు రాములు, నీల సత్యనారాయణ, నీల శ్రీనివాస్, ఎర్రబోయిన శ్రీనివాస్, ఇండ్ల కృష్ణ, తుపాకుల సురేష్, జంగిటి రవి, మెడబోయిన కుమార్‌తో పాటు స్థానిక ప్రజలు, అభిమానులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి పెట్టాలి...

రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించేలా కృషి చేయాలి

సూర్యపేట : ంవరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఇప్పటి నుంచే సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.కొత్తగూడెంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వచ్చే నెల 6వ తేదీ వరకు కొనసాగనున్న పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పట్టభద్రులను నేరుగా కలిసి నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలని పిలుపునిచ్చారు.రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ఇప్పటి నుంచే విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని నాయకులు పేర్కొన్నారు. ఓటరు నమోదు ప్రక్రియతో పాటు ఎన్నికల సన్నాహాల్లోనూ పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని సమిష్టి కృషితో ముందుకు సాగాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పోతు భాస్కర్, రాంరెడ్డి చరణ్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు, మాజీ డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్యతో పాటు కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు, మండల, బ్లాక్, పట్టణ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాజిపురంలో యాట బలి వేడుకల్లో పాల్గొన్న కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట : పెన్ పహాడ్ మండలం అనాజిపురం గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా మత్స్యకారులు ఆనవాయితీగా నిర్వహించే సంప్రదాయ యాట బలి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి సంప్రదాయ వేడుకల్లో పాల్గొన్న ఆయన, గ్రామ ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి

రీఛార్జ్ ధరలు పెరుగుతున్నా.. సిగ్నల్స్ మాత్రం సున్నా

డబ్బులు వసూలు చేయడంలో శ్రద్ధ.. నాణ్యమైన సేవల్లో నిర్లక్ష్యం!

కాల్స్ కట్.. ఇంటర్నెట్ స్లో.. వినియోగదారుల అవస్థలు

భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యలు.. శాశ్వత పరిష్కారానికి ప్రజల డిమాండ్



మన తొలివెలుగు । భీమదేవరపల్లి ప్రతినిధి । కదిరె స్వామి । అక్టోబర్ 21, 2026 : రీఛార్జ్ ధరలు పెరుగుతున్నా.. మొబైల్ నెట్‌వర్క్ సేవల నాణ్యత మాత్రం మెరుగుపడటం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా వందల రూపాయలు వెచ్చించి రీఛార్జ్ చేసుకుంటున్నా, కనీసం అంతరాయం లేకుండా ఫోన్ మాట్లాడుకునే పరిస్థితి లేదని వాపోతున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మొబైల్ సిగ్నల్స్ సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఎయిర్‌టెల్, జియో, వీఐ తదితర టెలికాం సంస్థల సేవలు కొన్ని ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో అందడం లేదని విమర్శిస్తున్నారు. కాల్స్ మధ్యలోనే కట్ కావడం, ఫోన్ కలవకపోవడం, డేటా ఉన్నప్పటికీ ఇంటర్నెట్ నెమ్మదిగా పనిచేయడం వంటి సమస్యలతో విసిగిపోతున్నామని అంటున్నారు. రీఛార్జ్ ధరలు పెంచుతున్న సంస్థలు.. అందుకు తగిన నాణ్యమైన సేవలు ఎందుకు అందించడం లేదని ప్రశ్నిస్తున్నారు.

రీఛార్జ్‌కు వందల రూపాయలు.. సేవల్లో నాణ్యత కరువు!

ప్రస్తుత డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో కీలకంగా మారింది. కుటుంబ సభ్యులతో మాట్లాడటం నుంచి ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం వరకు అనేక అవసరాలకు మొబైల్ సేవలే ఆధారంగా ఉంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నెట్‌వర్క్ సమస్యలు తలెత్తడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ రకాల రీఛార్జ్ ప్యాకేజీల పేరుతో వినియోగదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న టెలికాం సంస్థలు, క్షేత్రస్థాయిలో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. డేటా బ్యాలెన్స్ ఉన్నా ఇంటర్నెట్ పనిచేయకపోవడం, అత్యవసర సమయంలో ఫోన్ కాల్స్ కలవకపోవడం వల్ల సమయం వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెల్లిస్తున్న డబ్బులకు తగిన సేవలు అందకపోతే వినియోగదారుల పరిస్థితి ఏమిటని నిలదీస్తున్నారు.

డిజిటల్ సేవల కాలంలోనూ నెట్‌వర్క్ కష్టాలేనా?

ప్రభుత్వాలు డిజిటల్ సేవలను విస్తరిస్తూ అనేక సౌకర్యాలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సరిగా పనిచేయకపోతే ఈ సేవలను ప్రజలు ఎలా వినియోగించుకోవాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులు వినడం, నిరుద్యోగులు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడం, రైతులు వ్యవసాయ సమాచారాన్ని తెలుసుకోవడం వంటి పనులకు ఇంటర్నెట్ ఎంతో అవసరం. నెట్‌వర్క్ సమస్యలతో ఈ పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు.

అంతేకాకుండా ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపులు చేసే సమయంలో ఇంటర్నెట్ అంతరాయం కలిగితే లావాదేవీలు నిలిచిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులకు, వైద్య సిబ్బందికి లేదా అధికారులకు ఫోన్ చేయాల్సి వచ్చినప్పుడు కాల్స్ కలవకపోతే పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

ధరలు పెంచుతారు.. సేవలు మెరుగుపరచరా?

రీఛార్జ్ గడువు ముగియగానే సేవల వినియోగంపై ఆంక్షలు విధించే టెలికాం సంస్థలు, నెట్‌వర్క్ సమస్యలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించడంలోనూ అదే స్థాయిలో చొరవ చూపాలని వినియోగదారులు కోరుతున్నారు. రీఛార్జ్ ధరలు పెంచుతున్నప్పుడు అందుకు అనుగుణంగా నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెంచి, సేవల నాణ్యతను మెరుగుపరచాల్సిన బాధ్యత సంస్థలపై ఉందని పేర్కొంటున్నారు. ఒకే ప్రాంతంలో పదేపదే సిగ్నల్ సమస్యలు ఎదురవుతున్నా శాశ్వత పరిష్కారం చూపకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించడమే కాకుండా, వాటిపై సత్వరమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

టెలికాం సంస్థలకు వినియోగదారుల సూటి ప్రశ్నలు!

రీఛార్జ్ ధరలు పెంచుతున్నప్పుడు నెట్‌వర్క్ సామర్థ్యాన్ని ఎందుకు పెంచడం లేదు? సిగ్నల్స్ లేక కాల్స్ కట్ అవుతుంటే బాధ్యత ఎవరిది?

డేటా ప్యాక్ ఉన్నప్పటికీ ఇంటర్నెట్ పనిచేయకపోతే వినియోగదారులు ఎవరిని ఆశ్రయించాలి? ఫిర్యాదులు చేసినా సమస్యలు పదేపదే ఎందుకు పునరావృతమవుతున్నాయి?

అంటూ భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. కస్టమర్ సేవా విభాగాలు ఫిర్యాదులను బాధ్యతగా తీసుకుని, సమస్య పరిష్కారానికి పట్టే సమయాన్ని స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నారు. ఫిర్యాదు పరిష్కారమయ్యే వరకు దానిపై పర్యవేక్షణ ఉండాలని సూచిస్తున్నారు.

నెట్‌వర్క్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

మండలంలోని నెట్‌వర్క్ సమస్యలు ఉన్న గ్రామాల్లో సంబంధిత టెలికాం సంస్థలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు సెల్ టవర్లు ఏర్పాటు చేయడంతోపాటు, ఇప్పటికే ఉన్న టవర్ల పనితీరును సమీక్షించి సిగ్నల్ నాణ్యతను మెరుగుపరచాలని కోరుతున్నారు. జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెంచేందుకు తగిన సాంకేతిక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే, మొబైల్ సేవల నాణ్యతపై సంబంధిత నియంత్రణ సంస్థలు పర్యవేక్షణ చేపట్టి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

డబ్బులు తీసుకున్నప్పుడు సేవలు అందించడం బాధ్యత కాదా?

రీఛార్జ్ ధరలు పెంచడం మాత్రమే కాదు.. అందుకు తగిన నాణ్యమైన సేవలు అందించడం కూడా టెలికాం సంస్థల బాధ్యత. నెలనెలా డబ్బులు చెల్లిస్తున్న వినియోగదారులకు అంతరాయం లేని కాల్స్, మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత సంస్థలు స్పందించి నెట్‌వర్క్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాయా? లేక వినియోగదారుల ఇబ్బందులు ఇలాగే కొనసాగుతాయా? అన్నది వేచి చూడాలి.

పోలీసులపై ఫిర్యాదు చేయొచ్చని తెలుసా?

ప్రజలకు తెలియని పోలీస్ కంప్లైంట్ అథారిటీపై అవగాహన కల్పించాలి

అధికార దుర్వినియోగంపై ఫిర్యాదులకు ప్రత్యేక వ్యవస్థ

ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!



మన తొలివెలుగు । భీమదేవరపల్లి ప్రతినిధి ।కదిరే స్వామి । అక్టోబర్ 21, 2026 : ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే కొన్నిసార్లు వివాదాల్లో చిక్కుకుంటే బాధితులు ఎవరిని ఆశ్రయించాలి? పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా స్పందన లేకపోతే ఏం చేయాలి? అధికార దుర్వినియోగానికి పాల్పడిన పోలీసు అధికారిపై ఫిర్యాదు చేసేందుకు ఎక్కడికి వెళ్లాలి? ఇలాంటి ప్రశ్నలు చాలామంది సామాన్య పౌరులను వేధిస్తున్నాయి. అయితే పోలీసులపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేక వ్యవస్థలు ఉన్నాయనే విషయం ప్రజల్లో చాలామందికి తెలియదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఫిర్యాదు చేయాలంటే మళ్లీ పోలీసులనే ఆశ్రయించాలా?

పోలీసులపై ఫిర్యాదు చేయాలంటే ఎవరిని సంప్రదించాలి? తమకు జరిగిన అన్యాయాన్ని బయటపెడితే మరిన్ని ఇబ్బందులు ఎదురవుతాయా? అనే సందేహాలు బాధితుల్లో నెలకొంటున్నాయి. ఉన్నతాధికారులను సంప్రదించే విధానం తెలియక కొందరు కార్యాలయాల చుట్టూ తిరుగుతుండగా, మరికొందరు తమ వద్ద ఆధారాలు ఉన్నప్పటికీ ఎక్కడ సమర్పించాలో తెలియక మౌనంగా ఉండిపోతున్నారు. పోలీసు అధికారుల అధికార దుర్వినియోగం, తీవ్రమైన విధి ఉల్లంఘనలు, అక్రమ నిర్బంధం, కస్టడీలో హింస వంటి ఆరోపణలపై సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం ఫిర్యాదు చేసే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రతి పోలీసు ఫిర్యాదు పోలీస్ కంప్లైంట్ అథారిటీ పరిధిలోకి వస్తుందని భావించకూడదు. ఆరోపణల స్వభావం, సంబంధిత అధికారి హోదా, చట్టబద్ధమైన అధికార పరిధిని బట్టి ఫిర్యాదును పరిశీలించే విధానం మారుతుంది.

ఫిర్యాదు ఎలా చేయాలి?

పోలీసులపై ఫిర్యాదు చేయాలనుకునే బాధితులు ముందుగా సంబంధిత అథారిటీకి ఫిర్యాదు చేసే విధానం, అధికార పరిధి, దరఖాస్తు సమర్పించాల్సిన చిరునామా వంటి వివరాలను తెలుసుకోవాలి. ఫిర్యాదులో ఘటన జరిగిన తేదీ, సమయం, ప్రదేశం, సంబంధిత పోలీసు అధికారి పేరు, హోదా, జరిగిన సంఘటన వివరాలను స్పష్టంగా పేర్కొనాలి. గతంలో ఇచ్చిన ఫిర్యాదుల ప్రతులు, స్వీకరణ రసీదులు, వైద్య నివేదికలు, వీడియోలు, ఫొటోలు లేదా ఇతర సంబంధిత ఆధారాలు ఉంటే జతచేయాలి. ఫిర్యాదులో వాస్తవాలను మాత్రమే పేర్కొంటూ, నిరాధారమైన ఆరోపణలకు దూరంగా ఉండాలి. దరఖాస్తు సమర్పించినప్పుడు స్వీకరణ రసీదు లేదా ఫిర్యాదు సంఖ్యను తప్పనిసరిగా తీసుకోవాలి.

అయితే ఫిర్యాదు ఎక్కడ సమర్పించాలి, ఏ పత్రాలు అవసరం, ఎలాంటి ఆరోపణలను అథారిటీ విచారించగలదు అనే వివరాలను అధికారిక మార్గాల ద్వారా నిర్ధారించుకోవడం ముఖ్యం.

ప్రజలకు తెలియని వ్యవస్థ.. ప్రభుత్వ బాధ్యత ఏమిటి?

ప్రజల హక్కులను కాపాడేందుకు వ్యవస్థలను ఏర్పాటు చేయడం ఎంత ముఖ్యమో, వాటి గురించి ప్రజలకు తెలియజేయడం కూడా అంతే ముఖ్యం. అథారిటీ కార్యాలయం ఎక్కడ ఉందో, ఫిర్యాదు ఎలా చేయాలో, ఏ అంశాలపై ఫిర్యాదు చేయవచ్చో తెలియకపోతే బాధితులు ఆ వ్యవస్థను ఎలా ఉపయోగించుకోగలరు? పోలీస్ కంప్లైంట్ అథారిటీ చిరునామా, సంప్రదింపు వివరాలు, ఫిర్యాదుల స్వీకరణ విధానం, విచారణ పరిధి వంటి సమాచారాన్ని ప్రభుత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో అందుబాటులో ఉంచాలి. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, మండల కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లు, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అవగాహన సమాచారాన్ని ప్రదర్శించాలి. గ్రామ సభలు, ప్రజావేదికలు, న్యాయ అవగాహన కార్యక్రమాల ద్వారా ఈ వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, నిరక్షరాస్యులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సైతం ఫిర్యాదు చేసే విధానంపై అవగాహన కల్పించాలి.

ఫిర్యాదులపై పారదర్శక విచారణ అవసరం

పోలీసులపై ఫిర్యాదు చేసినంత మాత్రాన ఆరోపణలు నిజమని నిర్ధారించలేం. అదే సమయంలో ఫిర్యాదు చేసిన వ్యక్తిని ముందుగానే తప్పుబట్టడం కూడా సమంజసం కాదు. ప్రతి ఫిర్యాదును చట్ట నిబంధనలకు అనుగుణంగా, నిష్పక్షపాతంగా పరిశీలించాలి. ఫిర్యాదుదారులకు తమ దరఖాస్తు స్థితిని తెలుసుకునే అవకాశం కల్పించాలి. ఫిర్యాదులను స్వీకరించడంలో నిర్లక్ష్యం, అనవసర జాప్యం, స్పష్టమైన సమాచారం అందించకపోవడం వంటి సమస్యలను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఆరోపణల తీవ్రతను బట్టి చట్టబద్ధమైన విచారణ జరిపి, తప్పు నిరూపితమైతే వర్తించే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల హక్కులను కూడా గౌరవించాలి. పారదర్శకమైన విచారణ విధానం అమలులో ఉన్నప్పుడే బాధితులకు న్యాయం అందడంతోపాటు పోలీసు వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది.

ప్రభుత్వం స్పందించాలి.. అవగాహన పెంచాలి!

ప్రజాస్వామ్యంలో పోలీసు వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉండటం అత్యంత అవసరం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టాలంటే చట్టాన్ని అమలు చేసే అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అధికార దుర్వినియోగంపై ఫిర్యాదు చేసే మార్గాలు ప్రజలకు స్పష్టంగా తెలియాలి. తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీకి సంబంధించిన అధికారిక చిరునామా, సంప్రదింపు నంబర్లు, వెబ్‌సైట్, ఫిర్యాదుల స్వీకరణ విధానం, విచారణ పరిధి వంటి వివరాలను ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేయాలి. బాధితులు సరైన వేదికను గుర్తించి, ఎలాంటి భయం లేకుండా తమ ఫిర్యాదులను సమర్పించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజలకు తెలియని హక్కు.. ఆచరణలో ఉపయోగపడని హక్కుగానే మిగిలిపోతుంది. అందుకే పోలీసులపై ఫిర్యాదు చేసే వ్యవస్థల గురించి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించాలి. బాధితులకు భరోసా, ఫిర్యాదులపై పారదర్శకత, తప్పు చేసినవారికి చట్టప్రకారం బాధ్యత నిర్ధారణ కల్పించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజల నమ్మకం మరింత బలపడుతుంది.

గుండె ఆరోగ్యం మన చేతుల్లోనే!

చిన్న మార్పులతో పెద్ద ప్రయోజనం



గుండె మన శరీరానికి జీవం. ఇది రోజా నినిపారం లక్షలాది సార్లు కోట్టుకుపతూ మనల్ని బ్రతకిస్తుంది. కానీ ఆధునిక జీవనశైలి, ఒత్తడి, చెడు అటపాట్లు, వ్యాయామం లేకపోవడం వంటివి గుండ జబ్బులకు దారి తీస్తున్నాయి. అండుకే గుండె ఆరోగ్యంపై వహాభ త్వద్ర వాద్యత.

గుండె ఆరోగ్యానికి ముభ్యమైన సూచనలు

- రోజా కనీసం 30 నిమిపాల వ్యాయామం చేయండి.
- జంక్ ఫుడ్, చేయంచిన పదార్లాలు తగ్గించండి.
- ఉప్పు, విస్తుమగాన్ని నియంత్రంచండి.
- పందుు, మద్యపానం మానండి.
- ఉవ్తరివివి బరుప్పును నియంత్రించండి.
- తక్కువ ఒత్తడిని, సరైన నిద్రను అలవాటు చేసుకోండి.
- నియమితంగా వైద్య పరీక్షలుచేయంచుకోండి.

గుండె ఆరోగ్యంగా ఉంటే... జీవితం ఆనందంగా ఉంటుంది!

సరైన ఆహారం... సరైన ఆరోగ్యం

ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాపారం తీసుకోవడం ఎంతో ముభ్యం. పండ్లు, కూరగాయలు, పాలు, గింజలు, ధాన్యాలు మన శరీరానికి అవనరమైన విటమిన్లు, భనిజాలు, ప్రోటీన్లను అందిస్తాయి.



తప్పక తీసుకోవాల్సినవి

- పండ్లు – రోజా కనీసం 2-3 రకాల పండ్లు
- కూరగాయలు – రంగురంగుల కూరగాయలు
- ధాన్యాలు – బ్రౌన్ రైస్, ఓట్స్, జొన్నలు
- ప్రోటీన్లు – పప్పులు, గుడ్లు, చేపలు
- నీనే – రోజుకు 8-10 గ్లాసుల నీరు

తగ్గించాల్సినవి


- జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్
- అధిక ఉప్పు, చక్కెర
- స్నాకెట్ ఫుడ్స్, సోడాలు

మధుమేహం (డయాబెటిస్) – జాగ్రత్త జీవితం

మధుమేహం ఒక దీర్ఘకాలిక వ్యాధి. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల శరీరంలోని అవయవాలు దెబ్బతింటాయి. సరైన ఆహారం, వ్యాయామం, నియంత్రణతో దీన్ని అడుపులో ఉంచుకోవచ్చు.

లక్షణాలు

- ఎక్కువ దాహం
- మూత్ర విసర్జన ఎక్కువ
- బరువు తగ్గిడం
- అలసట
- కంటి సమస్యలు



నివారణ, నియంత్రణ

- తక్కువ చక్కెర, తక్కువ కార్బోహైడ్రేట్లు
- రోజా వ్యాయామం చేయండి.
- రక్తంలో చక్కెర స్థాయిను క్రమం తప్పకుండా పరిశీలించండి
- నియమిత వైద్య పరీక్షలు చేయంచుకోండి.

రోగనిరోధక శక్తిని పెంచుకునే మార్గాలు

తక్కువ రోగనిరోధక శక్తి వల్ల లన్న జలుబు, జ్వరాలు కూడా తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. సరైన ఆహారం, వ్యాయామం, నిద్ర, ఒత్తడి నియత్రణ పాటించాలి.




ఇలా చేయండి

- నిత్యం విటమిన్ C ఉన్న ఆహారం తీసుకోండి.
- పర్యాప్తా నీరు తాగండి.
- పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినండి.
- తగ్గినంత నిద్ర తీసుకోండి.
- ఒత్తడిని దూరంగా ఉంచుకోండి.

మంచి నిద్ర... మంచి జీవితం

నిద్ర శరీరానికి విశ్రాంతి ఇస్తుంది. మెదడు పనితీరు, మానసిక స్థితి, రోగనిరోధక శక్తి కోసం నిద్ర ఎంతో అవసరం. రోజుకు 7-8 గంటల నిద్ర తప్పనిసరి.



నిద్రకు ముందు పాటించాల్సినవి

- మోవైల్, టీవీ వాడకాన్ని తగ్గించండి.
- తగ్గిన సమయానికి పడుకోండి.
- కాఫీ, టీ తక్కువగా తీసుకోండి.
- సాకర్యమైన పడక, చల్లని వాతావరణం.

ఆరోగ్యకరమైన జీవనశైలి 5 సూత్రాలు

వ్యాయామం చేయండి
రోజా కనీసం 30 నిమిపాలు కదలండి. శరీరాన్ని చురుకుగా ఉంచుకోండి.

సరైన ఆహారం తీసుకోండి
పండ్లు, కూరగాయలు, ధాన్యాలు ఎక్కువగా తినండి.

నీరు ఎక్కువగా తాగండి
రోజుకు 8-10 గ్లాసుల నీరు తప్పనిసరి.

ధూమపానం, మద్యం మానండి
ఇవి ఆరోగ్యానికి పోనికరం.


సంతోషంగా ఉండండి
మానసిక ప్రశాంతత కూడా ఆరోగ్యానికి ముభ్యం.

ఆరోగ్యమే మహాభాగ్యం... జాగ్రత్తగా ఉండండి... సంతోషంగా జీవించండి...



'ఆది రుద్ర' సినిమా పోస్టర్ మోషన్ వీడియో రిలీజ్

ఆది సాయికుమార్ హీరోగా త్రిశూల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రంతో ఆసక్తికరమైన ప్రయాణాన్ని ప్రారంభిస్తోంది. దైవిక , అతీంద్రియ రహస్యాలు, ఉత్కంఠభరితమైన సస్పెన్స్ కలగలిసిన కథాంశంతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ప్రశాంత్ జి. రుద్రప్ప నిర్మిస్తున్న ఈ చిత్రానికి నవరసన్ కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు దర్శకత్వం వహిస్తున్నారు. దసరా పర్వదినం సందర్భంగా మేకర్స్ ఈ సినిమాకు పవర్‌ఫుల్ టైటిల్‌ను ప్రకటిస్తూ ఆకట్టుకునే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి 'ఆది రుద్ర' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ పోస్టర్‌లో ఆది సాయికుమార్ త్రిశూలం పట్టుకుని, వెనక్కి తిరిగి నిలబడిన తీరు ఆకట్టుకుంటోంది. లో యాంగిల్‌లో రూపొందించిన ఈ కంపోజిషన్ ఆయన ఇంటెన్స్ ప్రజెన్స్ మరింత ప్రభావవంతంగా చూపిస్తోంది. ఆకాశాన్ని తాకేలా కనిపించే భారీ పర్వతాకార నిర్మాణంపై దుర్గామాత రూపం దర్శనమిస్తోంది. మరోవైపు, వెలుగుతున్న కాగడాలు పట్టుకున్న భారీ జనసమూహం వృత్తాకారంలో ఉన్న యజ్ఞస్థలాన్ని చుట్టుముట్టిన దృశ్యాలు పోస్టర్‌కు మరింత మిస్టరీని జోడిస్తున్నాయి. మనిషికి, అతీంద్రియ ప్రపంచం పథ్యంలో ఈ కథ సాగనుందనే ఆసక్తిని ఈ విజువల్స్ కలిగిస్తున్నాయి. 1960ల నుంచి 1990ల మధ్య కాలంలో జరిగే కథతో 'ఆది రుద్ర' తెరకెక్కుతోంది. ఈ ప్రత్యేకమైన పీరియడ్ నేపథ్యం సినిమాలోని పాత్రలు, విజువల్ స్టైల్, ఆ కాలం నాటి వాతావరణాన్ని మళ్లీ సృష్టిస్తూ, ఆసక్తికరమైన దైవిక రహస్యాన్ని మిళితం చేసి ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించాలనేది మేకర్స్ లక్ష్యం. ఈ చిత్రానికి ఏజే శెట్టి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. 'కాంతార', 'విరూపాక్ష', 'మంగళవారం', తమిళ బ్లాక్‌బస్టర్ 'మహారాజా' చిత్రాలతో గుర్తింపు పొందిన ప్రముఖ సంగీత దర్శకుడు బి. అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మోషన్ వీడియోకు ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ డివైన్ వైబ్ ను అద్భుతంగా ఆవిష్కరిస్తోంది.





30న వస్తున్న 'ఆదర్శ కుటుంబం'

అగ్ర హీరో వెంకటేష్ అంటేనే కుటుంబ కథా చిత్రాలకు పెట్టింది పేరు. ఇక మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కలం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దాదాపు ఇరవైఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'ఆదర్శ కుటుంబం-హౌస్ నంబర్ 47 (ఏకే 47)'. కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలు, హాస్యం, యాక్షన్ కలబోతగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం బుధవారం ప్రకటించింది. ఈ నెల 30న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, కుటుంబ ప్రేక్షకులు మెచ్చే సంపూర్ణ వినోదాత్మక చిత్రమిదని మేకర్స్ తెలిపారు. శ్రీనిధిశెట్టి, నారా రోహిత్, నివేదా పేతురాజ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి నిర్మాత: ఎస్.రాధాకృష్ణ (చినబాబు), సంగీతం: తమన్, రచన-దర్శకత్వం: త్రివిక్రమ్ శ్రీనివాస్

దుష్ట శిక్షణలో కనకదుర్గ

నిధి అన్వేషణ ప్రధాన ఇతివృత్తంగా రూపొందిస్తున్న చిత్రం 'సన్ ఆఫ్ కనకదుర్గమ్మ'. లయ, అనురూప్ కటారి, ఆకాంక్ష త్యాగరాజన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి దుర్గ ఫణిందర్ దర్శకుడు. దసరా సందర్భంగా ఈ సినిమా స్పెషల్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాతలు అశ్వనీదత్, స్వప్నదత్ విడుదల చేశారు. ఇందులో నటి లయ అమ్మవారి అవతారంలో శక్తివంతంగా కనిపిస్తున్నారు. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగే ఈ కథలో విజువల్స్, యాక్షన్ ఘట్టాలు ప్రత్యేకాకర్షణగా నిలుస్తాయని, దుష్టశిక్షణ గావించే అమ్మవారి అవతారంలో లయ కనిపించే సన్నివేశాలు ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందిస్తాయని చిత్రబృందం పేర్కొన్నది. ఈ చిత్రానికి సంగీతం: శశిధర్ లంక, కథ: కాకర్ల గోవర్ధన రావు, నిర్మాతలు: వాణి శంకర్, తిలోత్తమ, దర్శకత్వం: దుర్గ ఫణిందర్ లంక.





PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PUBLICATIONS. AT M/S SMIL YS ONLINE H.NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500 O70 AND PUBLISHED AT VIPLAV MEDIA PUBLICATIONS. H.NO : 18-7-496 KANDIKAL GATE, UPPUGUDA, HYDERABAD, TELANGANA - 500 053. CEO & CHIEF EDITOR VANGA NAGARAJ REDDY (RAJU), EDITOR VANGA VIPLAV TEJA. PRGI : TGBIL/26/A2289. PHONE NO: +9184990 94183, +9193945 17067